

# నేడు కూనంనేని నామినేషన్

లక్ష్మీదేవిపల్లి మార్కెట్ యార్డు నుంచి ప్రదర్శన

తరలి రావాలని శ్రేణులకు పిలుపు

హాజరుకానున్న నారాయణ

16వ పేజీలో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

బుధవారం 08, నవంబర్ 2023 16 పేజీలు

2 లో..



## నీకు వేస్తే మంచి ఓటు లేదంటే.. దొంగ ఓటా

నీకు ఓటు వేసే వాడికే ఓటు ఉండాలా

మతి భ్రమించి మాట్లాడుతున్న తుమ్మల

ఆత్మీయ సమ్మేళనంలో బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

నీకు ఓటు వేసినోడికే ఖమ్మంలో ఓటు ఉండాలా, వేరే వాడికి ఓటు ఉండొద్దా అని ఖమ్మం బీఆర్ఎస్ నియోజకవర్గ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఖమ్మం నగరం 12, 13వ డివిజన్ శ్రీనగర్ కాలనీ నందు రాయల శేషగిరిరావు, జక్కంపూడి వీరభద్రం, నలజాల రవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో పువ్వాడ మాట్లాడారు. నీకు ఓటు వేస్తే అది మంచి ఓటు, వెయ్యకుంటే అది దొంగ ఓటా అంటూ కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మలపై పువ్వాడ ఫైర్ అయ్యారు. భారత రాజ్యాంగ ప్రకారం 18 సంవత్సరాలు నిండిన ఎవరైనా ఓటు హక్కును తమకు అనుకూలమైన చోట వినియోగించుకునే అవకాశం ప్రతి పౌరుడికి ఉందన్నారు. మాకు మమత మెడికల్ కళాశాల ఉన్నందున కొత్తగా చేరిన విద్యార్థులు 18 సంవత్సరాలు నిండిన వారు తొలి

2వ పేజీలో...

## పొత్తులకు.. ఇక ఫుల్ స్టాప్



సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని

మొత్తం 19 స్థానాల్లో సీపీఎం పోటీ

మిగతా స్థానాల్లో ఇతర వామపక్షాలు, ప్రజాస్వామ్య వాదులకు మద్దతు

ఖమ్మం, ప్రభాతవార్త

అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ పొత్తుల విషయంలో కాంగ్రెస్ పార్టీతో ఇక చర్చలకు ఫుల్‌స్టాప్ పెడుతున్నట్లు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం స్పష్టం చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తమకు ఏ ఒక్క స్థానం ఇవ్వకుండా కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వాలని ఆ పార్టీ కోరడం సరైన ప్రతిపాదన కాదు అన్నారు. మంగళవారం ఖమ్మంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటి వరకు ప్రకటించిన 16 స్థానాలతో పాటు మరో మూడు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు. కోదాడ నుంచి మట్టిపల్లి సైదులు, మునుగోడు నుంచి భువనగిరి నర్సిరెడ్డి, ఇల్లందు నుంచి దుగ్గి కృష్ణ పోటీలో ఉంటారన్నారు.

2లో...



## నన్ను ఓడించేందుకు కందాళకు.. రూ.వంద కోట్లు

ప్రజలు సంతలో గొర్రెలు కాదు కేసీఆర్

ప్రజల దగ్గర దోచుకున్న దాన్నే వారికి తిరిగి పంచుతున్నావ్

ఖమ్మం రూరల్ మండల ఎన్నికల ప్రచారంలో పొంగులేటి

ఖమ్మం రూరల్, ప్రభాతవార్త

ప్రజలను సీఎం కేసీఆర్ సంతలో గొర్రెల్లా భావిస్తున్నాడని కానీ ఆ ప్రజలు ఎవరిని నమ్మాలో... ఎవరి పక్షాన ఉండాలో తెలుసునని పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని గొల్లగూడెం, బారుగూడెం, ఆరెంపుల, చింతపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రజలకు అభివాదం చేస్తూ.. ఓట్లు అభ్యర్థిస్తూ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను వివరిస్తూ ముందుకు సాగారు. ప్రతి గ్రామంలోనూ పొంగులేటికి ఘన స్వాగతం లభించింది. సిపిఐ శ్రేణులు కూడా కాంగ్రెస్‌కు మద్ధతుగా ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో పొంగులేటి ప్రసంగిస్తూ నన్ను ఓడించేందుకు కసీఆర్ కందాళ ఉపేందర్‌రెడ్డికి రూ. 100 కోట్లు పంపించాడని ఆరోపించారు.

2వ పేజీలో...

## ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటించాలి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్

## అధిష్టానం నిర్ణయం సరైంది కాదు

- పొత్తులో సీపీఐకి సీటు కేటాయించడంపై ఎడవల్లి ఆగ్రహం
- కార్యకర్తల ఎదుట కంటతడి పెట్టుకున్న ఎడవల్లి కృష్ణ
- నేడు రెబల్ అభ్యర్థిగా నామినేషన్ వేస్తా
- పొత్తులో ఎవరు నిల్చున్నా ఓటమి తథ్యం
- గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసిన నాకు తీరని అన్యాయం జరిగింది
- కాంగ్రెస్ అధిష్టానం పునరాలోచన చేయాలి
- విలేఖరుల సమావేశంలో ఎడవల్లి కృష్ణ



2వ పేజీలో...

పాల్వంచ, నవంబర్ 7 - ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉన్న కొత్తగూడెం నియోజకవర్గంలో పార్టీ గుర్తుపై గెలిచిన తర్వాత పార్టీని

## విద్యుత్ బిల్లులు.. స్వాహా



గిరిజనుల నెత్తిన కలెక్షన్ ఏజంట్ టోపి

విచారణ జరిపిస్తామన్న ట్రాన్స్‌కో ఎడి

అశ్వారావుపేట-ప్రభాతవార్త

అమాయక గిరిజనులను మోసం చేసి.,విద్యుత్ బిల్లులు కాజేసిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. అశ్వారావుపేట మండలం బండారుగుంపు లో "అక్టోబర్-2023" మాసపు వాడకపు డబ్బుని ఒక బిల్‌కలెక్టర కాజేయడంతో ఆ శాఖలో కలవరం మొదలయింది. గిరిజన వినియోగదారుల నుంచి బిల్లుల వసూళ్ళంటూ వాళ్ళని నమ్మించి,

2వ పేజీలో...

## నీకే వేస్తే మంచి ఓటు, లేదంటే దొంగ ఓటా

(మొదటి పేజీ తరువాయి..)

సారి ఓటు వచ్చిన వారు ఇక్కడ హాస్టల్‌లో ఐదేళ్ల ఉంటారు కాబట్టి వారి ఇష్ట ప్రకారం వారు ఇక్కడ ఓటును నమోదు చేసుకున్నారన్నారు. అది వారి వ్యక్తిగత ఇష్టం, కావాలి అనుకుంటే ఇక్కడే నమోదు చేసుకుంటారు, వొద్దు అనుకుంటే నమోదు చేసుకోరు అని స్పష్టం చేశారు. దీన్ని సాకుగా చూపి మమత ఆసుపత్రిలో 3వేల ఓట్లు ఉన్నాయని అవివేకం, సిగ్గులేకుండా మాట్లాడటం సరైంది కాదన్నారు. నీకు ఓటు వేస్తే మంచి ఓటు లేదంటే అది దొంగ ఓటు అవుతుందా అని ప్రశ్నించారు. కేవలం కక్ష పూరితంగానే మమతలో విద్యార్థులు నమోదు చేసుకున్న ఓట్లను కొందరు వ్యక్తులను పోగేసి ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేశారని అన్నారు. ఖమ్మంలో గెలవడం కోసం వ్యక్తిగత దూషణలకు దిగి అదంపాతాళానికి దిగజారిపోతున్నావు అని, నాలాంటి యువకుడు, ఉత్సాహ వంతుడు, పువ్వాడ నాగేశ్వరరావు కుమారుడు అజయ్‌ని ఓడించడానికి అబద్దాలు ప్రచారం చేస్తున్నావని వ్యాఖ్యానించారు.

ఓటమిని కళ్ళ ఎదుట కనిపించే సరికి ప్రస్టేషన్‌ను తట్టుకోలేక నిగ్రహం కోల్పోయి మాట్లాడుతున్నావు అని ధ్వజమెత్తారు. నేను ఇక్కడ బిడ్డను ఇక్కడే ఉన్న, ప్రజలతో ఉన్న, అజయ్ అంటే ఎంతో మందికి తెలుసు, నన్ను కడుపులో పెట్టుకుని సాదుకుంటారు అని అన్నారు. నువ్వు చెప్పే మాటలు, ఆరోపణలు వారు నమ్మకపోగా నిన్ను చిత్తు చిత్తుగా ఓడించడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం, కార్పొరేటర్లు కొత్తపల్లి నీరజ, చిరుమామిళ్ళ లక్ష్మీనాగేశ్వరరావు, మారగాని సుదర్శన్, రామారావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ బిల్లులు స్వాహా

(మొదటి పేజీ తరువాయి..)

డబ్బు తీసుకుని రశీదులు ఇవ్వకుండా దగా చేసినట్లు తెలిసింది. కొన్ని సాంకేతిక కారణాల వల్ల రసీట్ రైజ్ కావడంలేదని, త్వరలో వాటిని పంపుతామని నమ్మబలికారు. రోజులు గడిచిపోయినా సమాధానం లేకపోవడంతో పేద బాధితులు గగ్గోలు పెడుతున్నారు. మమ్మల్ని నిలువునా మోసం చేశారంటూ వాళ్ళు దుమ్మెత్తిపోస్తున్నారు.

**మోసం జరిగిన విధానమిది :**

నెలకు 100 యూనిట్లలోపు కరెంట్‌ని వినియోగించే ఎస్‌సి-ఎస్‌టి పేదలకు కెసిఆర్ సర్కార్ సబ్సిడీని ప్రకటించింది. వాళ్ళకు ఫ్రీ కరెంట్. అయితే ఈమధ్యన లబ్ధిదారులకు దీని బాపతు నిధులొచ్చినా, వినియోగదారులనుంచి బిల్లులు వసూల్ చేస్తూ, ఈ బడ్జెట్‌ని బకాయిదారులకు మేలు చేసేలా టార్గెట్లలో కదుతున్నారంటూ అనుమానాలు పెరుగుతున్న నేపధ్యాన్ని మంగళవారం ప్రభాతవార్త ప్రముఖంగా ప్రచురించింది. ఇదే సందర్భంలో బందారుగుంపు సంఘటన వెలుగు చూడటం విశేషం. నిజానికి ఇక్కడి గిరిజన వినియోగదారులకు సబ్‌ప్లాన్ సబ్సిడీ వచ్చిందని, ఆ విషయాన్ని చెప్పకుండా తిరిగి నగదు ను వసూలు చేసి, దోచేశారంటూ ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఒక్కచోటే ఇలా జరిగిందా లేదా ఇలా ఇంకెక్కడైనా నొక్కేశారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గిరిజనులు ఆరోపిస్తున్నట్లు బిల్‌కలెక్టర్ మింగేశారని కూడా అనుకోడానికి లేదని, వీలుకుదరక రశీదు ఇచ్చి ఉండకపోవచ్చు కదా అనే వాదన కూడా ఉంది. ఇదే నిజమైతే ఎస్‌సి-ఎస్‌టి వినియోగదారులకు విద్యుత్ సబ్సిడీలు అందడంలేదనే ఆరోపణలకు ఊతం పెరుగుతుంది. ఒకవేళ సబ్సిడీ ఎమౌంట్ విడుదల అయి ఉంటేకనుక అసలు ఈ బిల్ కలెక్టర్ అనేవాడు వసూళ్ళకే వెళ్ళకూడదు. వెళ్ళాడంటే ఏదో దురుద్దేశ్యమే ఉందని అనుకోక తప్పదు.

**విచారణ జరిపిస్తాం : ట్రాన్స్‌కో ఎడి వెంకటేశ్వరరావు**

దీనిపై అశ్వారావుపేట విద్యుత్ శాఖ ఎడి వెంకటేశ్వరరావు వద్ద ప్రస్తావించగా, బాధితులు ఎవరైనా ఉంటే తనని సంప్రదించాలని, లోతుగా విచారణ జరిపించి దోషులపై కఠిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. అదే సమయంలో నిరుపేదల డబ్బు కూడా ఎక్కడిపోదని స్పష్టం చేశారు.

## అధిష్టానం నిర్ణయం సరైంది కాదు...

(మొదటి పేజీ తరువాయి..)

వీడి అధికార పార్టీలోకి ఎమ్మెల్యే జంప్ అవడంతో పార్టీకి సరైన నాయకుడు లేక చీలికలు మొదలయ్యాయి... సరైన నాయకత్వం లేక ఉన్న వారందనికీ ఏకం చేసి గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేసిన నాకు తీరని అన్యాయం జరిగింది... అధిష్టానం నిర్ణయం సరైంది కాదు... పార్టీ కోసం పాటుపడిన నన్ను కాదని పొత్తులో భాగంగా సీపీఐకి కొత్తగూడెం సీటు కేటాయించడం దారుణమని టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ అన్నారు. పాల్వంచలోని తన నివాసంలో తనను కలిసిన కార్యకర్తల ఎదుట ఆయన కంటతడి పెట్టుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీల మనోభావాలు దెబ్బతినేలా పొత్తులో సీపీఐకి సీటు కేటాయించడం దురదృష్టకరమని అన్నారు. అధిష్టానం నిర్ణయాన్ని నాతో పాటు నాయకులు, కార్యకర్తలు తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గంలో బలంగా ఉందని, ఈ నేపధ్యంలో బీసీలకు సీటు కేటాయించకుండా ఏకపక్షంగా ఏఐసీసీ బీసీల నిర్ణయం తీసుకోవడం సరైంది కాదన్నారు. అధిష్టానం మరోసారి ఆలోచించాలని, పొత్తులో భాగంగా సీపీఐకి సీటు కేటాయించడం సరికాదని, పార్టీని నమ్ముకొని గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేసేందుకు పాటుపడుతూ కార్యకర్తలను ఒకేతాటిపై నడిపిస్తూ అహర్నిశలు శ్రమించానని అన్నారు. నేను నియోజకవర్గంలో 45 వేల సభ్యత్వాలు చేశానని, రాష్ట్ర సర్వే, ఏఐసీసీ సర్వేలు అన్ని నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని చెప్పాయని, అలాంటిది పొత్తులో సీపీఐకి సీటు కేటాయించడం మా మనోభావాలను దెబ్బతీసేలా ఉందన్నారు. సీపీఐ అభ్యర్థికి గతంలో డిపాజిట్ కూడా రాలేదని, అలాంటి వారికి ఇప్పుడు సీటు కేటాయిస్తే ఎలా గెలుస్తారని, గతంలో తాను స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసినప్పుడు 24 వేల ఓట్లు వచ్చాయని, ఇప్పుడు ప్రజల ఆదరణ బాగా ఉందని, రెబల్ అభ్యర్థిగా తాను బుధవారం నామినేషన్ వేస్తానని అన్నారు. నాయకులు, కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించి నామినేషన్ దాఖలు చేయనున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో నూకల రంగారావు, బొమ్మిడి మల్లికార్జున్‌రావు, రాయల శాంతయ్య, జలీల్, వెంకన్న గౌడ్, గద్దల రమేష్, చారీ, చాంద్‌పాషా, కట్టా సోమయ్య, వీరయ్య చౌదరి, మురళి, ఆంతోటి పాల్, కొప్పుల రమేష్, సకినాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పొత్తులకు ఇక ఫుల్‌స్టాప్

(మొదటి పేజీ తరువాయి..)

మిగతా స్థానాల్లో ఇతర వామపక్ష పార్టీలతో పాటు బీఎస్పీతో పాటు ఇతర ప్రముఖులకు మద్దతు ఇస్తామన్నారు. మొదట సీపీఎం అభ్యర్థులను ప్రకటించిన తర్వాత కాంగ్రెస్ నుంచి ప్రతిపాదనలు వచ్చాయని వీటికి సంబంధించి అఖిలభారత స్థాయిలో కాంగ్రెస్, సీపీఎం అగ్ర నాయకత్వం చర్చించినట్లు తెలిపారు. అయితే సీపీఐ మాదిరిగానే తమకు సీట్లు ఇస్తామన్నారన్నారు. దీనిపై రాష్ట్ర పార్టీలో చర్చించి పార్టీ బలంగా ఉన్న ఖమ్మంలో పోటీలో లేకుండా ఉండే ఆ ప్రతిపాదననుతిరస్కరించినట్లు తెలిపారు.

## నన్ను ఓడించేందుకు కందాళకు రూ.100 కోట్లు

(మొదటి పేజీ తరువాయి..)

ప్రజల దగ్గర దోచుకున్నదాన్నే వారికి తిరిగి పంచేందుకు బీఆర్ఎస్ సిద్ధమయ్యిందన్నారు. లక్ష కోట్లు దోచుకున్న నామ మాత్రపు సొమ్మును ప్రజలకు పంచుతున్నారని ఆరోపించారు. అవి ప్రజలవేనని వాటిని తీసుకొని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి దీవించాలని కోరారు. శీనన్నగా నన్ను ఎంతగానో అభిమానిస్తున్నారో.. అంతకు మించిన ఆధారాభిమానాలు వారిపై తను ఉన్నాయని ప్రజలను ఉద్దేశించి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ , సిపిఐ నాయకులు రాయల నాగేశ్వరరావు, మద్దినేని బేబీ స్వర్ణకుమారి, కళ్లెం వెంకటరెడ్డి, మద్ది మల్లారెడ్డి, బండి జగదీష్, బరు హరినాథ్‌బాబు, సత్తి ఉప్పలయ్య, మల్లికార్జున్, మారుతి ఉపేందర్, బట్టా బాబు, చింతమళ్ల రవి, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధులు అత్యంత కీలకమైనవి: కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ:

ఎన్నికల విధులు అత్యంత కీలకమైనవని, ఏదశలోను తప్పిదాలకు తావివ్వకుండా సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్ అన్నారు. మంగళవారం నాడు కలెక్టర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో పోలింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. శిక్షణకు హాజరైన పోలింగ్ అధికారుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఏలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా ఎన్నికలు జరిపేందుకు పోలింగ్ అధికారులు కీలకపాత్ర పోషించాలన్నారు. యూనిట్‌లలో సాంకేతిక సమస్యలు తలెత్తితే ఏలాంటి చర్యలు తీసుకుంటారు అని పోలింగ్ అధికారులను ప్రశ్నించి సమాధానాలు రాబట్టారు. ఎన్నికల విధులకు సంబంధించి ప్రతి విషయాలు బెక్‌లెట్ రూపంలో అందించడం జరిగిందని, దానిని చదువుకుని అవగాహన పొందాలన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే వారికి పోస్టల్ బ్యాలెట్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని, తమకు కేటాయించిన విధులు సక్రమంగా చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈఓ భిక్షపతి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటించాలి

### ఎన్నికల ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలి...

### రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారుల వీడియో కాన్ఫరెన్స్

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్

ఖమ్మం,నవంబర్ 7, ప్రభాతవార్త ః

అసెంబ్లీ ఎన్నికల నేపధ్యంలో అధికారులు, సిబ్బంది ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ ఎన్నికల విధులను నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ మంగళవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్, ఎన్నికల పరిశీలకులు అజయ్ నాయక్, దీపక్‌మిశ్ర, ఆర్ బాలకృష్ణన్, రాష్ట్ర డీజీపీ అంజనీకుమార్, రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ విపి



గౌతమ్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్ వారియర్‌తో కలిసి నూతన కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ మాట్లాడుతూ.... నామినేషన్ ప్రక్రియ ముగిసిన తర్వాత పోటీలో ఉండే అభ్యర్థుల సంఖ్య ఆధారంగా అవసరమైన మేర ఈవీఎం యంత్రాలు సర్దుబాటు చేయాల్సి ఉంటుందని, అవసరమైతే అదనపు బ్యాలెట్ యూనిట్లను జిల్లాకు అందించడం జరుగుతుందని, నవంబర్ 18న 2వ దశ ఈవీఎం యంత్రాల ర్యాండమైజేషన్ చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ ఓటరు నమోదు దరఖాస్తులను 3రోజుల వ్యవధిలో పరిష్కరించాలని అన్నారు. ఎన్నికల తనిఖీలలో నగదు, బంగారం, ఇతర ఆభరణాలు జప్తు చేసే సమయంలో ఈఎస్ఎంఎస్‌యాప్‌లో క్షేత్రస్థాయిలో వెంటనే నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల ప్రచారం సంబంధించిన సమావేశాలు, సభలు నిర్వహించుకునేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధుల, అభ్యర్థుల నుంచి వచ్చే దరఖాస్తులకు ఎప్పటికప్పుడు సకాలంలో అనుమతులు మంజూరు చేయాలన్నారు. జిల్లాలో ఓటర్ స్లిప్పులు త్వరగా ముద్రించి పంపిణీ చేసే విధంగా కార్యాచరణ రూపొందించుకోవాలని, ఓటరు స్లిప్పులు పంపిణీ నామినేషన్లు స్వీకరణ ప్రక్రియ ముగిసిన వెంటనే ప్రారంభించాలని, జిల్లాలో ఒక నోడల్ నియమించి ప్రతిరోజు ఓటర్ స్లిప్పుల పంపిణీపై సమీక్ష నిర్వహించాలని అన్నారు. గతంలో తక్కువ పోలింగ్ నమోదైన పోలింగ్ కేంద్రాలపై అధిక దృష్టి సారించి పోలింగ్ శాతం పెరిగే విధంగా విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ మాట్లాడుతూ.... సువిధ అనుమతుల విషయమై చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సి విజిల్ యాప్ పై వచ్చే ఫిర్యాదులు వెంటనే హాజరయ్యేలా చర్యలు చేపట్టామన్నారు. ఈ వీడియో సమావేశంలో అదనపు కలెక్టర్ డి మధుసూదన్‌నాయక్, అదనపు డీసీపీ ప్రసాదరావు, సీపీఓ ఏ శ్రీనివాస్, ఏసీపీ గణేష్, ఎస్సై సీఐ చిట్టిబాబు, కలెక్టరేట్ ఏవో అరుణ, కలెక్టరేట్ పర్యవేక్షకులు మీనన్, సత్యనారాయణ, ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# వైరా మండలంలో కారు హుషారు- ప్రచారం జోరు

-అందరికి అందుబాటులో ఉంటా ఆశీర్వదించండి: మదన్‌లాల్-అడుగడుగునా తరలివచ్చిన ప్రజలు, స్వాగత నీరాజనాలు

వైరా,నవంబర్07,ప్రభాతవార్త: వైరా నియోజకవర్గంలోని వైరా మండలంలో బిఆర్ఎస్ అభ్యర్థి మదన్‌లాల్ ఎన్నికల ప్రచారంలో గ్రామంలో ప్రజలు అడుగడుగున నీరాజనాలతో డప్పువాయిద్యాలతో స్వాగతం పలికారు. గ్రామాల్లో గడపగడపకు తిరుగుతూ బిఆర్ఎస్ మేనిఫెస్టో ప్రచారం కొనసాగించారు. భారీ జనసంద్రం నడుమ మదన్‌లాల్ ప్రచారం కొనసాగగా కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పూలమాలతో స్వాగతం పలుకుతూ



జై బిఆర్ఎస్, జై మదన్‌లాల్ అంటూ ప్రచారం హోరెత్తింంచారు. ముందుగా వైరాలోని గండగలపాడు సమీపంలో ఉన్న సాయి మందిరంలో పూజలు నిర్వహించారు. లక్ష్మీపురం, ముసలిమడుగు, కొండకొడిమ, ఖానాపురం, గన్నవరం, గరికపాడు, దాచాపురం, లింగన్నపాలెం, గోవిందాపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చర్చీల్లో ప్రార్థనలు చేశారు. ఆయా గ్రామాల్లో మదన్‌లాల్‌కు భారీ సంఖ్యలో గ్రామ ప్రజలు తరలివచ్చి స్వాగత నీరాజనాలు పలికారు. నినాదాలతో గ్రామంలో సందడి వాతావరణంలో ప్రచారం కొనసాగింది. ప్రచార రథంపై ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మదన్‌లాల్ మాట్లాడుతూ ఎన్నికల్లో మీ అన్నగా మీ నాయకుడిగా గెలిపించాలని అన్నారు. కెసిఆర్, కెటిఆర్, హరీష్‌రావు, పువ్వాడ, రాములునాయక్, ఎంపిలు నామ నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, బండి పార్థసారధిరెడ్డి



వీరందరూ ఆశీస్సులతో మీ ముందుకు వచ్చానని, ఎన్నికల కారు గుర్తుపై ఓటు వేసి నన్ను వచ్చే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని అన్నారు. మండలంలో గ్రామాల్లో నిలిచిపోయిన అభివృద్ధిని గెలిచాక పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానని అన్నారు. ఎన్నికల్లో గెలిపిసేనత ప్రజాసేవకే అంకితమై నిరంతర అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. మీకు అండగా ఉంటానని అన్నారు. వైరా శాసనసభ్యులు రాములునాయక్ మాట్లాడుతఊ ఈ నెల30న జరిగే ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కెసిఆర్ సంక్షేమ పథకాలు ఏ ఇతర రాష్ట్రాలు లేవని తెలంగాణ రాష్ట్రంలో అమలు అవుతున్న పథకాలు ప్రతిఒక్కరూ వినియోగించుకున్నారని, కెసిఆర్ సంక్షేమ పథకాలతో రైతుబందు, రైతుభీమా, రుణమాఫి, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, సిఎంఆర్ పదకం, ఆరోగ్యశ్రీ, ఆరోగ్య భీమా, కెసిఆర్ కిట్టు, మిషన్ భగీరథ, డబుల్ బెడ్‌రూమ్, దళితబంధు, హరితహారం రాష్ట్రంలో నెంబర్‌వన్‌గా నిలిచాయని గత పాలనలో ఈ పథకాలు లేవని పథకాలు తెలంగాణ ప్రజలకు దొరకడం అదృష్టమని అన్నారు. గ్యారంటీ లేని పథకాలు, గ్యారంటీ లేని వారికి ఓట్లు వేయవద్దని, కెసిఆర్ నిర్ణయించిన అభ్యర్థి మా బావ మదన్‌లాల్‌ను మీరందరూ ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, ప్రజల చప్పట్లు మధ్య కేరింతల మధ్య మాట్లాడుతూ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మీ ఉత్సాహం చూస్తుంటే మదన్‌లాల్ మా బావ గెలవడం ఖాయం అని తేలిపోయిందని ఆయన అన్నారు. భారత రాష్ట్ర సమితి ఎన్నికల మేనిఫెస్టో ప్రజల్లోకి చొచ్చుకొని వెళ్లిందని, ముచ్చటగా మూడోసారి కెసిఆర్ ముఖ్యమంత్రి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు బోయినపల్లి కృష్ణమూరినత, మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ, ఎంపిపి వేల్పుల పావని, మండల



పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, వైరా పట్టణ అధ్యక్షులు మద్దెల రవి, దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, జిల్లా నాయకులు కొత్తా వెంకటేశ్వరరావు, డాక్టర్ కాపా మురళీకృష్ణ, సూతక శ్రీనివాసరావు, మేదరమెట్ల శ్రీనివాసరావు, మాదినేని దుర్గాప్రసాద్, ఏలూరు నర్సింహారావు, ఏదునూరి శ్రీనివాసరావు, మరికంటి శివ, ఆదూరి ప్రేమ్‌కుమార్, గుజ్జర్లపూడి దేవరాజు, రత్నరాజు, తన్నీరు జ్యోతి, తన్నీరు కిషోర్, చింతలపూడి వెంకటేశ్వరరావు, పమ్మి తిరుమలరావు, మిట్టపల్లి సత్యంబాబు, మాదినేని లక్ష్మీనారాయణ, మాదినేని రాంనారాయణ, పుప్పాల అనంతరామయ్య, చింతనిప్పు కరుణాకర్, మోరంపూడి ప్రసాద్, మున్సిపాలిటీ కౌన్సిలర్లు వనమా విశ్వేశ్వరరావు, డాక్టర్ కోటయ్య, మాదినేని సునీత, గ్రామాల్లోని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# ఎప్పుడో ఒకసారి నేను సిఎం అవుతా: కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్లగొండ నా ఆశ, శ్వాస, ప్రాణం**

**మరోసారి సేవ చేసే అవకాశం కల్పించాలి**

నల్లగొండ అర్బన్, ,ప్రభాతవార్త: నాకు రాజకీయ జన్మనిచ్చిన నల్లగొండ నియోజకవర్గాన్ని నా ప్రాణం ఉన్నంతవరకు మర్చిపోనని నేను కూడా ఎప్పుడో ఒకసారి నల్లగొండ నియోజకవర్గం నుండి ముఖ్యమంత్రి అవుతానని కానీ ఆ కోరిక ఇప్పుడు లేదని, ఇప్పుడు ఒకసారి ఖచ్చితంగా ముఖ్యమంత్రిని అవుతానని కాంగ్రెస్ పార్టీ నల్లగొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఎమ్మెల్యేగా నామినేషన్ వేశారు. నామినేషన్ సందర్భంగా జన సంద్రోహం మధ్య నామినేషన్ కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,ప్రజలతో కిక్కిరిసి పోయింది. నామినేషన్ అనంతరం గడియారం సెంటర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించి నాకు రాజకీయంగా ఉన్నత స్థానం కల్పించారన్నారు. నల్లగొండ నియోజకవర్గ ప్రజల కోసం ఎలాంటి త్యాగాలకైనా సిద్ధమని పేర్కొన్నారు. చర్మంతో చెప్పులు కుట్టిన వారిరుణం తీర్చుకోలేనిది అన్నారు. మరోసారి గెలిపించి సేవ చేసే అవకాశం కల్పించాలన్నారు. నల్లగొండ అభివృద్ధియే నా ధ్యేయంగా పనిచేస్తానన్నారు. గత ఎన్నికలలో దత్తతపేరుతో సిఎం కెసిఆర్ నల్లగొండ నియోజకవర్గ ప్రజలను వంచనకు గురిచేశారని విమర్శించారు. ఆరు దశాబ్దాల తెలంగాణ ఉద్యమ ఆకాంక్షను సోనియాగాంధీ నెరవేర్చిందన్నారు. త్యాగాల పునాదుల మీద ఏర్పడిన తెలంగాణరాష్ట్రంలో సిఎం కెసిఆర్ నియంతపాలన సాగిస్తున్నాడని విమర్శించారు. విద్యార్థులు ఆత్మహత్య చేసుకుంటే వారి ఇంటికి వెళ్లి ఉద్యోగాలు ఇస్తామని చెప్పన్నారని ఎద్దేవా చేశారు. రైతులకు, విద్యార్థులకు బతికున్నప్పుడు అందని సహాయం చనిపోయినప్పుడు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టిఆర్ఎస్ పాలనకు రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి వచ్చినవెంటనే కాంట్రాక్టు ఉద్యోగులు పర్మినెంట్, ఉద్యోగ ఖాళీలన్నింటిని భర్తీ చేస్తామన్నారు. ఉద్యోగులకు, పెన్షనర్లకు ఒకటో తారీఖున వేతనాలు చెల్లిస్తామన్నారు. ఈఎన్నికలలో సిఎం కెసిఆర్‌ను ఫామ్ హౌస్‌కే పరిమితం చేయాలంటే కాంగ్రెస్‌ని గెలిపించాలని కోరారు. కెసిఆర్ నిజాం నవాబుల వ్యవహరిస్తున్నాడని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కెసిఆర్ కుటుంబం మాత్రమే పడిందన్నారు. ప్రజలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందడం లేదని విమర్శించారు. పేదలకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు లేవు. నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వెంటనే 6 గ్యారంటీ స్కీములను ఖచ్చితంగా అమలు చేయడం జరుగుతుందన్నారు. మంత్రి జగదీష్‌రెడ్డి సంస్కారహీనుడు అని వ్యాఖ్యానించారు. బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టును అడ్డుకున్నారని ధ్వజమెత్తారు. సైకిల్ మీద తిరిగిన మంత్రి జగదీష్‌రెడ్డి రూ.5వేల కోట్లు ఎలా సంపాదించాలని ప్రశ్నించారు. ఈ ఎన్నికల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12కు 12 స్థానాలు గెలుస్తామని ధీమావ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో కట్టిన నాగార్జునసాగర్, శ్రీశైలం డ్యామ్‌లు చెక్కుచెదరలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పార్టీలకతీతంగా అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తామని తెలిపారు. అంతకుముందు పతంలోని వెంకటేశ్వర దేవాలయంలో పూజా కార్యక్రమం నిర్వహించి హైద్రాబాద్‌రోడ్డు నుండిభారీగా ర్యాలీగా గడియారం సెంటర్‌కు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిఅధ్యక్షులు కేతావత్ శంకర్‌నాయక్, నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేములవీరేశం, నల్లగొండపట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమ్ముల మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, నల్లగొండ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, నల్లగొండ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, ఎంపిపి మనిమద్ది సుమన్, తిప్పర్తి జెడ్పిటిసి పాశంరామ్‌రెడ్డి, నల్లగొండ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోపగాని మాధవి, కనగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం అనుపరెడ్డి, మాజీ జెడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్, తిప్పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జూకూరి రమేష్,పట్టణ అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య, వలువురు కౌన్సిలర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం: రాందాస్‌నాయక్



వైరా,నవంబర్07,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ నేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ వైరా నియోజకవర్గ అభ్యర్థి మాలోతు రాందాస్‌నాయక్ అన్నారు. ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రాందాస్‌నాయక్‌ను ప్రకటించడంతో మాలోతు రాందాస్‌నాయక్ పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ముఖ్య అనుచరులను కలుసుకొని తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. నవంబర్30న జరిగే అసెంబ్లీ ఎనినకల్లో పార్టీ అభ్యర్థి గెలుపు కోసం పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన వంద రోజుల్లో అమలు చేసే గ్యారంటీ పథకాలను ఇంటింటికి విస్తృత ప్రచారం చేయాలని కోరారు. కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ పది సంవత్సరాల పరిపాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి పెట్టారని పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేయడంలో విఫలమయ్యారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, దాసరి దానియేలు, వెంకటనర్సి రెడ్డి, సీతారాములు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### మోటార్ సైకిల్‌ను తగలబెట్టిన దుండగులు



కామేపల్లి, నవంబర్ 7 ప్రభాతవార్త: గుర్తు తెలియని దుండగులు మోటార్ సైకిల్‌ను తగులబెట్టారు. అందుకు సంబంధించిన వివరాలు... బాధితుని కథనం మేరకు ఇలా ఉన్నాయి....మండల కేంద్రమైన కామేపల్లికి చెందిన చేపూరి నాగేశ్వరరావు (సైకిల్ షాప్ నగేష్) సిబిజెడ్ మోటార్ సైకిల్‌ను మంగళవారం తెల్లవారుజామున గుర్తు తెలియని దుండగులు తగలబెట్టారు.ప్రమాదం జరిగిన వెంటనే బాధిత కుటుంబ సభ్యులు అప్రమత్తం కావడంతో పెను ప్రమాదం తప్పింది.గతంలో ఎప్పుడు ఇలాంటి సంఘటనలు జరగనందున గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు.ఇలాంటి సంఘటనలు పునావృతం కాకుండా పోలీసులు అన్ని చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.కాగా ఈ సంఘటన వివరాలను పేర్కొంటూ బాధితుడు నాగేశ్వరరావు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసును విచారిస్తున్నారు.

### బిఆర్ఎస్ పాలనలో సంక్షేమం,అభివృద్ధి

పరకాల, నవంబర్ 7, ప్రభాతవార్త: పదేండ్ల ప్రస్థానంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ఆదరించి పట్టం కట్టాలని,మా బలం,బలగం నియోజకవర్గ ప్రజలేనని పరకాల బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సతీమణి జ్యోతి అన్నారు.మంగళవారం పరకాల మండలం లక్ష్మీపురం గ్రామంలో గడప గడపకు వెళ్లి ప్రచారం నిర్వహించారు.గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు.అడుగడుగునా పూలవర్షం కురిపించారు.మహిళలు మంగళహారతులతో అపూర్వ స్వాగతం పలికారు. పరకాల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఎమ్మెల్యే ధర్మారెడ్డి అభివృద్ధి చేశారన్నారు.మహిళల అభ్యున్నతికి తెలంగాణ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందన్నారు.రాష్ట్రంలో అనేక పథకాలతో అన్ని వర్గాలకు ఆర్థిక తోడ్పాటుకు చేయూతనిస్తున్నారని తెలిపారు. రాష్ట్రం అనేక పథకాలతో ముందు ఉందన్నారు.




## బాధితుడికి నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



మోరంపల్లి బంజర్ గ్రామానికి చెందిన నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇదే గ్రామానికి చెందిన ఆకారపు రాఘవ చారికి రూ.8వేలు ఆర్థిక సహాయం అందించారు. ఇతను స్థానిక బస్టాండ్ సెంటర్లో చిన్న టివి మెకానిక్ షాప్ నిర్వహిస్తున్నాడు. గత నెల 25వ తేదీన టూ వీలర్‌పై వెళుతుండగా మరొక బైక్ వచ్చి అతన్ని ఢీ కొట్టగా కాలుకి గాయం కావడంతో భద్రాచలంలోని ప్రైవేట్ హాస్పిటల్‌కు తీసుకువెళ్లారు. అక్కడ వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి కాలు తొంటి విభాగంలో విరిగిందని, ఆపరేషన్ చేయడం జరిగింది, వీరిది పేద కుటుంబం, కాలుకు ఆపరేషన్ చేయడం వలన కనీసం 2 నుండి 3 నెలల వరకు లేచి నడిచే పరిస్థితి లేనందున తన వైద్య ఖర్చులు, కుటుంబ పోషణ నిమిత్తం ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయం నేస్తం ట్రస్ట్ దృష్టికి రావడంతో మంగళవారం వారి వద్దకు వెళ్లి ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.6వేలు, ట్రస్ట్ సభ్యులు బిజ్జం వెంకట రామిరెడ్డి నాగలక్ష్మి దంపతుల పెద్ద కుమారుడు జశ్వంత్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా వారు ట్రస్ట్‌కు ఇచ్చిన రూ.2వేలు మొత్తం రూ.8వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ బత్తుల రామకొండా రెడ్డి, వైస్ చైర్మన్ చింత అంకిరెడ్డి, సెక్రెటరీ ఇండ్ల వెంకట రాజేష్, జాయింట్ సెక్రెటరీ ఆవుల శివ నాగిరెడ్డి, సభ్యులు సోము రఘునాథ్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ బత్తుల రామ కొండారెడ్డి, పేరం రామిరెడ్డి, ఆవుల నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న నాటు సారా పట్టివేత

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



దుమ్ముగూడెం పోలీస్ హెడ్ కానిస్టేబుల్ కృష్ణయ్య తన సిబ్బందితో కలిసి మంగళవారం సాయంత్రం దబ్బనూతల గ్రామ శివారులో వాహనాల తనిఖీ చేపట్టారు. వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక వ్యక్తి ద్విచక్ర వాహనంపై వస్తూ పోలీసులను చూసి కంగారు పడుతుండగా పోలీసులు అతనిని అదుపులోకి తీసుకొని విచారించగా కాటివారిగూడెం గ్రామానికి చెందిన కుర్సం చిన్నబ్బిగా గుర్తించారు. అతని వద్ద 10 లీటర్ల నాటు సారాను స్వాధీన పరుచుకున్నారు. పట్టుకున్న నాటుసారాతో పాటు ద్విచక్ర వాహనాన్ని నిందితున్ని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దుమ్ముగూడెం ఎస్ఐ కేశవరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్ల పనులను పరిశీలించిన విప్ రేగా

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో ఈనెల 13వ తేదీన బీఆర్ఎస్ పార్టీ అధినేత సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ నిర్వహణ ఏర్పాట్లను మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రికొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సభాస్థలిని పరిశీలించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ఈ సందర్భంగా తానే స్వయంగా దగ్గరుండి పనులలో నిమగ్నమై వారికి పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ ప్రజా ఆశీర్వాద సభకు ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

## మావోయిస్టు పార్టీ సభ్యుడు లొంగుబాటు

భద్రాచలం, ప్రభాతవార్త :




ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం సుక్మా జిల్లా చింతగుప్ప పోలీసు స్టేషన్ పరిధిలోని పెంటపాడు, ఎర్రంపాడుకు చెందిన సీపీఐ (మావోయిస్టు) పార్టీకి చెందిన వెట్టి భీమా అనే యాక్షన్ టీం మెంబర్ ఆఫ్ సౌత్ బస్తర్ డివిసి (పార్టీ మెంబర్) మంగళవారం భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్, 141 బెటాలియన్ సీఆర్‌పీఎఫ్ అధికారుల ఎదుట లొంగిపోయాడు. ఈ మేరకు సంబంధించిన వివరాలను ఏఎస్పీ పారితోష్ పంకజ్ మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. వెట్టి భీమా 2012వ సంవత్సరంలో నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీలో చేరి 2012 నుండి 2016 వరకు పార్టీ మెంబర్‌గా గొల్లపల్లి ఎల్ఓఎస్‌లో, 2017 నుండి 2018 వరకు జనతన సర్కార్‌లో, 2018 నుండి 2019 వరకు కిష్టారం ఎల్‌జీఎస్‌లో, 2020 నుండి సౌత్ బస్తర్ డివిసీలో యాక్షన్ టీమ్ మెంబర్‌గా పనిచేశాడు. ఇతను ఛత్తీస్‌ఘడ్ ఏరియాలో పలు ఘనటలలో పాల్గొనేవాడని, మావోయిస్టు పార్టీ సిద్ధాంతాలు నచ్చక, ఆపరేషన్ చేయూతలో భాగంగా పోలీసు, 141 బెటాలియన్ సీఆర్‌పీఎఫ్ వారి కౌన్సిలింగ్ వలన ఇతను జనజీవన స్రవంతిలో కలిసి సాధారణ జీవితాన్ని గడపడానికి పోలీసుల ఎదుట లొంగిపోవడం జరిగిందని, లొంగిపోయిన ఇతనికి ప్రభుత్వం తరుపున అందాల్సిన అన్ని రకాల ప్రతిఫలాలను అందేలా జిల్లా పోలీసు యంత్రాంగం నిరంతర కృషి చేస్తుందని అన్నారు. లొంగిపోయి సాధారణ జీవనం గడపాలనుకునే సభ్యులు వారి కుటుంబసభ్యుల ద్వారా గాని, స్వయంగా గాని తమ దగ్గరలో గల పోలీసు స్టేషన్‌లో లేదా జిల్లా ఉన్నతాధికారుల వద్ద గాని సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. లొంగిపోయే దళ సభ్యులకు జీవనోపాధి, పునరావాసం కల్పించడం కోసం ప్రభుత్వం తరుపున అందాల్సిన అన్ని రకాల ప్రతిఫలాలను అందించడానికి పోలీసు యంత్రాంగం కృషి చేస్తుందని అన్నారు.

## దుమ్ముగూడెంలో డా.తెల్లం వెంకట్రావు విస్తృత ప్రచారం

### -బీఆర్ఎస్ పార్టీలో చేరిన పలు కుటుంబాలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి డా.తెల్లం వెంకట్రావు మంగళవారం దుమ్ముగూడెం మండలంలోని ఛత్తీస్‌ఘడ్ గ్రామాలైన పైడాకులమడుగు, చింతగుప్ప, సుజ్ఞానపురం, పైడిగూడెం, లింగాపురం, గౌరవరం తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏజెన్సీలోని గ్రామాలలో తిరుగుతూ .. ప్రజలతో ఆయన మాట్లాడుతూ .. భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధి కోసం స్థానికుడినైన నన్ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదివాసీలకు పోడు భూముల పట్టాలు, రైతు బంధు, రైతు భీమా కళ్యాణలక్ష్మి తదితర పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజలను ఆదుకున్నారని, బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని ప్రజలు ఆదరించాలని ఆయన విజ్ఞప్తి ఈ సందర్భంగా పైడాకుల మడుగు గ్రామానికి చెందిన పలు కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలో చేరాయి. ఆ పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు అన్నె సత్యనారాయణమూర్తి, కణితి రాముడు, ఎంపీపీ రేసులక్ష్మి, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, ఎం.డీ.జానిపాషా, సర్పంచ్ సోడే జ్యోతి, తునికి కామేష్, నాయకులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ స్ఫూర్తితో ప్రజల్లోకి

### -వచ్చే ఎన్నికల్లో ఆశీర్వదించండి
### -పాస్టర్స్ అధ్యక్షుడు ఉబ్బా సీతారాములు (యోహాన్)
### -ఈ నెల 9న భద్రాచలం అసెంబ్లీ ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ వేయనున్నట్లు వెల్లడి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దివంగత మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి స్ఫూర్తి, ప్రేరణతో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో భద్రాచలం నియోజకవర్గం నుండి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని దుమ్ముగూడెం పాస్టర్స్ అధ్యక్షుడు ఉబ్బా సీతారాములు (యోహాన్) తెలిపారు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డిగా తొలినాడు పనిచేసిన సమయంలో పేద ప్రజల కోసం తీసుకున్న నిర్ణయాల పట్ల ఆకర్షితుడనై రాజకీయాల్లోకి అడుగు పెట్టానని, అప్పటి నుండి క్రిష్టియన్ ఎన్‌జీవోస్ ద్వారా పేద ప్రజల కోసం మారుమూల గిరిజన గ్రామాలలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించానని ఆయన తెలిపాడు. దుమ్ముగూడెం మండలం అంజుపాక గ్రామంలో నిరుపేద వ్యవసాయ కుటుంబంలో జన్మించిన సీతారాములు ప్రస్తుతం ములకపాడు గ్రామంలో నివాసం ఉంటున్నాడు. మంగళవారం ములకపాడు గ్రామంలో భద్రాద్రి పాస్టర్స్ అసోసియేషన్ సమావేశం ములకపాడు గ్రామంలో జరిగింది. ఈ సమావేశంలోని భద్రాచలం డివిజన్‌లో ఉన్న ఐదు మండలాలకు చెందిన పాస్టర్‌లతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలోని వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గం నుండి ఉబ్బా సీతారాములు (యోహాన్)ను అభ్యర్థిగా పోటీలో ఉండేలా ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా ఉబ్బా సీతారాములు (యోహాన్) మాట్లాడుతూ .. క్రిష్టియన్ ఎన్‌జీవోస్ ద్వారా డివిజన్‌లోని మారుమూల గ్రామాలకు త్రాగునీరు అవసరాల నిమిత్తం మంచినీటి బోర్లు నిర్మించామని, ప్రకృతి వైపరీత్యాల ద్వారా నష్టపోయిన వారికి ఆర్థిక సహాయం అందించామని, తల్లిదండ్రులు లేని నిరుపేద అనాధలను చేరదీసి పై చదువులకు ప్రోత్సహించమని, ఏజెన్సీ ప్రాంతంలోని మారుమూల గ్రామాలలో మెడికల్ క్యాంపులు నిర్వహించామని, అనేక సంఘ సేవా కార్యక్రమాలు నిర్వహించి పేద ప్రజలను ఆదుకున్నామని ఆయన తెలిపారు. ఆనాటి వైఎస్సార్ పరిపాలనలోని రాజకీయాలు ప్రస్తుత రాజకీయాల్లో చాలా వ్యత్యాసం ఉందని, ప్రజలకు కావాల్సింది స్వార్థ రాజకీయ నాయకుడు కాదని, నిస్వార్థంగా ప్రజలకు సేవ చేసే నాయకుడు ప్రజలకు అవసరమని ఆయన తెలిపారు. ప్రజలకు సేవ చేయాలంటే ఎమ్మెల్యే పదవి అవసరమని తద్వారా ప్రజలకు మరింత సేవలు చేయవచ్చునని, అందుకే ఎమ్మెల్యే అభ్యర్థిగా స్వతంత్ర్యంగా పోటీలో దిగుతున్నట్లు అందుకు గాను ఈ నెల 9వ తేదీన భద్రాచలం అసెంబ్లీ స్వతంత్ర్య అభ్యర్థిగా నామినేషన్ వేయనున్నట్లు ఆయన తెలిపాడు. ప్రజలు నిస్వార్థ పరుడైన నాయకుడిని వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశాడు. భద్రాద్రికొత్తగూడెం జిల్లా పాస్టర్స్ కార్యదర్శి కే.నల్సాన్‌పోషణ్‌కుమార్, దుమ్ముగూడెం పాస్టర్స్ వైస్ ప్రెసిడెంట్ వెన్న డానియేల్, కార్యదర్శి ఎస్.విన్సెంట్, చర్ల మండల పాస్టర్స్ అధ్యక్షుడు పి.ఆశీర్వాదం, కార్యదర్శి ఎస్.సంతోష్‌కుమార్, చింతా సామియేలు, సి.హెచ్.జాన్సన్, కే.పాల్, బి.సురేష్, భద్రాచలం కార్యదర్శి కే.సునీల్, వైస్.ప్రెసిడెంట్ బి.విజయ, మోహన్, రమేష్, హేమంత్, నియోజకవర్గ పాస్టర్‌లు పాల్గొన్నారు.

# మీ బిడ్డగా ఆశీర్వదించండి... మీ ఇంటి వాడిగా అండగా ఉంటా...

## మండలంలో లింగాల సుడిగాలి పర్యటన

*చింతకాని, నవంబర్ 7, ప్రభాతవార్త :*

కారు గుర్తుపై ఓటు వేసి మీ బిడ్డగా ఆశీర్వదించి అసెంబ్లీకి పంపితే మధిర నియోజకవర్గాన్ని మీ అందరి సహకారంతో మరింత అభివృద్ధి చేసుకుందామని బీఆర్ఎస్





పార్టీ మధిర అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్‌రాజు మంగళవారం కోరారు. మండల పరిధిలోని వందనం, కోదుమూరు, రాఘవపురం, లచ్చగూడెం, నేరడ, చింతకాని, రేపల్లెవాడ, పాతర్లపాడు, నాగులవంచ గ్రామాల్లో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావుతో కలిసి ఆయన విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మీరు అందించే గెలుపుతో మీ ఇంటి వాడిగా అందరికీ అండగా నిలబడతానన్నారు. ఇక్కడ ప్రజల ఓట్లతో గెలిచి రాజకీయ లబ్ధి కోసం హైదరాబాదులో ఉండే ఎమ్మెల్యే కావాలో నిర్ణయించుకోవాలన్నారు. చింతకాని మండల వ్యాప్తంగా దళిత కుటుంబాల్లో వెలుగులు నింపిన కేసీఆర్ దళిత బంధు పథకం దేశానికే ఆదర్శంగా ఉందన్నారు. దళిత బంధు పథకం కింద ఆర్థిక భరోసా కల్పించి మీ అందరికీ అండగా నిలిచిన కేసీఆర్ కారు గుర్తుపై ఓటు వేసి మద్దతుగా నిలవాలన్నారు. మళ్ళీ తిరిగి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చే పార్టీ బీఆర్ఎస్ అని అందులో మధిర ప్రజల భాగస్వామ్యం ఉండాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందాయన్నారు. అభివృద్ధి, సంక్షేమంలో భారతదేశానికే తెలంగాణ రాఊషం ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. రైతుబంధు, రైతుభీమా, కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్, దళితబంధు లాంటి ఎన్నో విప్లవాత్మకమైన పథకాలను అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం మన తెలంగాణ అన్నారు.కోతలు లేకుండా 24గంటల విద్యుత్ సరఫరా చేస్తున్న ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ అని, రైతులకు ఉచిత విద్యుత్ అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమే అన్నారు. ఎన్నికల సమయంలో వచ్చి మోసపు మాటలు చెప్పే కాంగ్రెస్ వాళ్ళ మాటలను నమ్మి ఓటేస్తే మరల కష్టాలను కొనితెచ్చుకున్న వాళ్ళ మవుతామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామాల్లో వైకుంఠదామాలు, డంపింగ్ యార్డులు ఏర్పాటు చేసుకోవడంతో పాటు పట్టణాలతో పాటుగా పరిశుభ్ర వాతావరణం ఉండాలని ప్రతి గ్రామ పంచాయితీకి ట్రాక్టర్‌ను అందించి చెత్త సేకరణ కార్యక్రమం అమలు చేయడం



జరుగుతుందన్నారు. ప్రకృతి వనాలు, క్రీడా ప్రాంగణాలు సహా సీసీ రోడ్ల నిర్మాణం ఇలా ఎన్నో మౌళిక సదుపాయాలను గ్రామాల్లో ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. గ్రామాలకు కమల్‌రాజ్ చేరుకోగానే ఆయా గ్రామాల ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ ప్రచార కార్యక్రమంలో చింతకాని ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, జడ్పీటీసీ కిషోర్, వైస్ ఎంపీపీ గురజాల హన్మంతరావు, మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య, కార్యదర్శి బొడ్డు వెంకటరామారావు, పలువురు ప్రజాప్రతినిదులు పార్టీ నాయకులు, కార్యకర్తలు అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ కాంగ్రెస్ పొత్తులో పోటీ చేసే అభ్యర్థులను గెలిపించాలి...

*చింతకాని,నవంబర్ 7, ప్రభాతవార్త :*

రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సీపీఐ కాంగ్రెస్ పొత్తులో పోటీ చేసి అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని జాతీయ కౌన్సిల్ నెంబర్ భాగం హేమంతరావు మంగళవారం పేర్కొన్నారు. మధిర నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... సీపీఐ బలపరిచిన మధిర నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్కను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ పోటీ చేసే నియోజకవర్గం అలాగే సీపీఐ అభ్యర్థులు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కూడా అలాగే శక్తివంచన లేకుండా పనిచేసేలా చూసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఏలాంటి వడదుడుకులు లేకుండా మధిర నియోజకవర్గంలో భట్టి విక్రమార్క గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, ఏలాంటి లోటుపాట్లకు తావునివ్వకుండా పార్టీ ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అట్లాగే చింతకాని మండలం నుండి కొత్తగూడెం నియోజకవర్గంలో పోటీ చేస్తున్న కూనంనేని సాంబశివరావు ప్రచారం కొరకు కొంతమంది కార్యకర్తలు వెళ్ళి ఓట్ల్ టైమర్లుగా వెళ్ళి ప్రచారంలో సహాయ సహకారాలు అందించానల్సారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మన స్థాయిని కూడా



మనం కాపాడుకున్న వారిగా గుర్తింపు పొందుతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ కార్యదర్శి పోటు ప్రసాద్, సంఘం రాష్ట్ర నాయకులు కొండపర్తి గోవిందరావు, జిల్లా కౌన్సిల్ నెంబర్ జమ్ముల జితేందర్‌రెడ్డి, జిల్లా నాయకులు దూసరి శ్రీరాములు, జిల్లా నాయకులు ఏపూరి రవీంద్రబాబు, పార్టీ మండల కార్యదర్శి పావులూరు మల్లికార్జున్, సహాయ కార్యదర్శి దూసరి గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న లింగాల కమల్‌రాజు



*చింతకాని,నవంబర్ 7, ప్రభాతవార్త :*

మూడు రోజుల క్రితం చింతకాని గ్రామానికి చెందిన కైలాసం వెంకటేశ్వర్లు ప్రమాదవశాత్తు రోజువారి కూలి పని చేసుకుని ఖమ్మం నుంచి తిరిగి ఇంటికి వస్తున్న సమయంలో రామకృష్ణాపురం గ్రామం సమీపంలో ద్విచక్ర వాహానాలు ఢీకొని తీవ్ర గాయాలపాలై ఖమ్మం ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించిన సంగతి తెలిసిందే. మంగళవారం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కమల్‌రాజు పర్యటనలో మరణించినటువంటి వ్యక్తి కుటుంబాన్ని పరామర్శించి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ప్రమాదానికి సంబందించిన విషయాన్ని తెలుసుకొని ఆర్థిక సహాయాన్ని అందించారు. మీరెవరు అధైర్య పడవోద్దు మీ కుటుంబానికి నేను అండగా ఉంటానని, ఎల్లప్పుడూ అందరికీ అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పర్సగాని తిరుపతికిషోర్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య, షేక్ జానిమియా, చింతకాని సర్పంచ్ బండి సుభద్ర, మత్స్యశాఖ అధ్యక్షులు జలగనబోయిన కృష్ణ, మాజీ ఎంపీపీ పానుగోటి రత్నాకర్, నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## 9న భట్టి నామినేషన్‌కు తరలిరండి



*బోనకల్, నవంబర్ 07, ప్రభాతవార్త*

మధిర అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా ఈనెల 9న సిఎల్‌పి నేత మల్లు భట్టి విక్రమార్క నామినేషన్ వేయనున్నట్లు పిసిసి సభ్యులు పైడిపల్లి కిశోర్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు తెలిపారు. కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 9న సిఎల్‌పి నేత మల్లు భట్టి విక్రమార్క నామినేషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటలకే కార్యకర్తలు అందరూ క్యాంపు కార్యాలయానికి రావాలని సూచించారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి నామినేషన్ విజయవంతం చేయడం జరుగుతుందని తెలిపారు. సాయంత్రం 4 గంటలకు పివిఆర్ కళ్యాణ మండలం ఎదురుగా ఇందిరా గాంధీ సభా ప్రాంగణంలో మీటింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జడ్పిటిసి మోదుగు సుధీర్‌బాబు, కర్నాటి రామకోటేశ్వరరావు, పిల్లలమర్రి నాగేశ్వరరావు, సర్పంచ్ ఎర్రంశెట్టి సుబ్బారావు, నర్సయ్య శాస్త్రి, తిరుపతిరావు, యూత్ నాయకులు భద్రు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మధిర





## ఆశా డే లో కిట్లు పంపిణీ



*ఎర్రుపాలెం,నవంబర్ 7, ప్రభాతవార్త :*

బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు డా॥ వీరబాబు ఆధ్వర్యంలో ఆశాడేలో ఆశా కార్యకర్తలకు హెచ్‌బివైసీ (హోమ్ బెస్ట్ కేర్ ఫర్ యంగ్ చిల్డ్రన్) కిట్లు మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డా॥ వీరబాబు మాట్లాడుతూ.... ఈ కిట్లు 3 నుంచి 15నెలల మధ్య వయస్సు గల చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ, శారీరక, మానసిక వికాసం కోసం గృహ సందర్శన ద్వారా పిల్లలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డా॥ శశిపూర్ణ, డా॥ వెంకట్‌లాల్, సీహెచ్‌వో కాంతమ్మ, హెచ్ఈవో సదాశివరావు, పీహెచ్ఎన్ రాణి, వైద్య సిబ్బంది, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 9న సీఎల్పీ నేత భట్టి నామినేషన్



*ఎర్రుపాలెం,నవంబర్ 7, ప్రభాతవార్త :*

మధిర అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఈ నెల 9న 11గంటల 45నిమిషాలకు సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క నామినేషన్ వేయనున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.... 9న సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క నామినేషన్ ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఉదయం 9గంటలకి కార్యకర్తలందరు క్యాంప్ కార్యాలయానికి రావాలని సూచించారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి నామినేషన్ కార్యక్రమం విజయవంతం చేయడం జరుగుతుందన్నారు. సాయంత్రం 4గంటలకు పీవీఆర్ కళ్యాణ మండపం ఎదురుగా ఇందిరాగాంధీ సభాప్రాంగణం భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కార్యక్రమాలను విజయవంతం చేయవల్సిందిగా కాంగ్రెస్ కార్యకర్తలకు, నాయకులకు, అభిమానులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు శీలం ప్రతాప్‌రెడ్డి, భద్రాచలం ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ ఐలూరు వెంకటేశ్వర్‌రెడ్డి, అనుమల కృష్ణారావు, కడియం శ్రీనివాస్‌రావు, శీలం శ్రీనివాస్‌రెడ్డి, మల్లెల లక్ష్మణరావు, బండారు నర్సింహారావు, షేక్ ఇస్మాయిల్, డి రాజీవ్‌గాంధీ, వేజెల్ల సాయి, టీ నాగిరెడ్డి, బాణావత్ శ్రీను, శీలం వెంకటరామిరెడ్డి, గుడేటి బాబూరావు, ఆకుల నాగేశ్వరరావు, వారితో పాటు కాంగ్రెస్ పార్టీలో వివిధ హోదాల్లో ఉన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంక్ డిజిటల్ లావాదేవీలపై అవగానా కార్యక్రమం

*బోనకల్, నవంబర్ 07, ప్రభాతవార్త*

బోనకల్ గ్రామంలోని ప్రజలకు బ్యాంక్ డిజిటల్ లావాదేవీలపై అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్ బి.సీతారాములు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు, ఖాతాదారులకు, రైతులకు, పొదుపు సంఘాల వారికి అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ డిజిటల్, ఆన్‌లైన్ సేవలు, రుణాల చెల్లింపులు, వ్యక్తిగత ఇన్సురెన్సులు ప్రభుత్వం నుంచి వచ్చే ఇతర పథకాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎపిజీబి మొబైల్ బ్యాంకింగ్ యాప్, డిజిటల్ ఆన్‌లైన్‌లో నగదు లావాదేవీలు జరుపుకుంటే ప్రతి చిన్న పనికి బ్యాంక్‌కు రావాల్సిన అవసరం లేదని, గ్రామంలో సిఎస్‌పి సెంటర్లను ఉపయోగించుకోవడం ద్వారా సమయం, ప్రయాణ ఖర్చులు తగ్గుతని అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.




# అసెంబ్లీ ఎన్నికల్లో అధికారులు సిబ్బంది ఎన్నికల సంఘం మార్గదర్శకాలు పాటించాలి

**- వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్**

<u>*కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 7 - ప్రభాతవార్త:*</u> అసెంబ్లీ ఎన్నికలు నేపద్యంలో అధికారులు, సిబ్బంది ఎన్నికల సంఘ మార్గదర్శకాలను పాటిస్తూ విధులను నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుంచి ఎన్నికల పరిశీలకులు అజయ్ వి.నాయక్, దీపక్ మిశ్ర, ఆర్.బాలకృష్ణన్, రాష్ట్ర డీపీజీ అంజనీ కుమార్, అదనపు సీఈవోలు లోకేష్ కుమార్, సర్ఫరాజ్ అహ్మద్‌లతో కలిసి ఆయన జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా జిల్లా నుంచి కలెక్టర్ ప్రియాంక ఆల, ఎస్పీ వినీత్‌లు పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... నామినేషన్ల ప్రక్రియ ముగిసిన తర్వాత పోటీలో ఉండే అభ్యర్థుల సంఖ్యకు అనుగుణంగా అవసరమైన మేర ఈవీఎం యంత్రాలు సర్దుబాటు చేయాల్సి ఉంటుందని, అవసరమైతే అదనపు బ్యాలెట్ యూనిట్లను జిల్లాకు అందించడం జరుగుతుందని అన్నారు. నవంబర్ 18న రెండో దశ ఈవీఎం యంత్రాల ర్యాండమైజేషన్ చేపట్టేలా చర్యలు తీసుకోవాలని, పెండింగ్ ఓటరు నమోదు ధరఖాస్తులను సత్వరం పరిష్కరించాలని అన్నారు. ఎన్నికల




ప్రవర్తనా నియమావళి అమలులో భాగంగా తనిఖీల్లో పట్టుబడిన నగదు, బంగారం, ఇతర ఆభరణలను సీజ్ చేసి ఈఎస్ఎంఎస్ పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. ఎన్నికల ప్రచారానికి సంబంధించి నిర్వహించే సమావేశాలు, సభలకు రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థుల నుంచి వచ్చే ధరఖాస్తులకు సకాలంలో అనుమతులు మంజూరు చేయాలని అన్నారు. జిల్లాలో ఓటరు స్లిప్పులు త్వరగా ముద్రించి పంపిణీ చేసే విధంగా కార్యాచరణ రూపొందించుకోవాలని అన్నారు. ఓటరు స్లిప్పుల పంపిణీ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ముగిసిన వెంటనే ప్రారంభించాలని అన్నారు. ఓటరు స్లిప్పులు పంపిణీ ప్రక్రియ పర్యవేక్షణ జిల్లాలో నోడల్ అధికారిని నియమించాలని, ప్రతీ రోజు ఓటరు స్లిప్పుల పంపిణీపై సమీక్ష నిర్వహించాలని అన్నారు. గతంలో తక్కువ పోలింగ్ నమోదైన పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించి పోలింగ్ శాతం పెంచేందుకు విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, కేబుల్, సిటీ, సోషల్ మీడియాలో వచ్చే పెయిడ్ న్యూస్, అడ్వర్‌టైజ్‌మెంట్‌లు నిశిత పరిశీలన చేయాలని అన్నారు. అనంతరం జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక ఆల మాట్లాడుతూ... రాజకీయ పార్టీలు, అభ్యర్థులు అనుమతులు జారీలో ఎలాంటి జాప్యం జరగకుండా జారీ చేయాలని, అనుమతులు జారీ చేయడంపై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో ఎన్నికల విభాగంలో తహసీల్దార్ దారా ప్రసాద్, డీటీ రంగా ప్రసాద్‌లు పాల్గొన్నారు.

## సీపీఐకి సీటు కేటాయించడం పట్ల పునరాలోచన చేయాలి

<u>*పాల్వంచ, నవంబర్ 7 - ప్రభాతవార్త:*</u>



కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కొత్తగూడెం నియోజకవర్గం అసెంబ్లీ సీటు సీపీఐకి కేటాయించడం పట్ల పునరాలోచన చేసుకోవాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. పాల్వంచలోని ప్రముఖ న్యాయవాది శివారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. కొత్తగూడెం అసెంబ్లీ సీటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అధిష్టానం ఏ అభ్యర్థికి సీటు ఇచ్చినా కాంగ్రెస్ పార్టీ గెలిపించుకుంటామని, పొత్తులో భాగంగా ఇతర పార్టీల వారికి సీటు కేటాయిస్తే మద్దతు ఇవ్వడం కష్టమని అన్నారు.

## జిల్లావ్యాప్తంగా 13 నామినేషన్లు దాఖలు: కలెక్టర్

<u>*కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 7 - ప్రభాతవార్త:*</u>




అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా మంగళవారం ఒక్కరోజు మొత్తం 13 నామినేషన్లు దాఖలైనట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ప్రియాంక ఆల ఒక ప్రకటనలో తెలిపారు. పినపాక నియోజకవర్గం నుంచి 2 నామినేషన్లు, ఇల్లెందు నియోజకవర్గం నుంచి ఐదు నామినేషన్లు, కొత్తగూడెం జనరల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి నాలుగు, బద్రాచలం నియోజకవర్గం నుంచి 2 నామినేషన్లు దాఖలు కాగా అశ్వారావుపేట నియోజకవర్గంలో ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు.

## నామినేషన్ల స్వీకరణలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా స్వీకరణ ప్రక్రియ జరగాలి

**- కొత్తగూడెం ఆర్‌వో కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్**

<u>*కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 7 - ప్రభాతవార్త:*</u>



నామినేషన్ల స్వీకరణలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా స్వీకరణ ప్రక్రియ జరగాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. మంగళవారం 117 కొత్తగూడెం రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... నామినేషన్ల ప్రక్రియను సీసీ కెమేరాలో నమోదు చేయాలని, నామినేషన్లు దాఖలు చేసేందుకు ఐదుగురికిమాత్రమే అనుమతి ఉందని, నామినేషన్ కేంద్రాల్లో మూడు వాహనాలను మాత్రమే అనుమతించాలని అన్నారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వంద మీటర్లు దాటి అనుమతించవద్దని చెప్పారు. పటిష్ట భద్రత కొనసాగించాలని చెప్పారు. నామినేషన్ వేయుటలో అభ్యర్థులకు అవసరమైన సలహాలు, సూచనలు అందించేందుకు ప్రతీ ఆర్‌వో కార్యాలయంలో హెల్ప్‌డెస్క్ ద్వారా సూచనలు అందించాలని చెప్పారు. నామినేషన్ వివరాలను సీరియల్ నంబర్ వారీగా ప్రతీ రోజు నామినేషన్ల రిజిస్టర్‌లో నమోదులు చేయాలని అన్నారు. రిటర్నింగ్ అధికారి శిరీష, డీఎస్పీ రెహమాన్, కొత్తగూడెం, పాల్వంచ, సుజాతనగర్, లక్ష్మీదేవిపల్లి తహసీల్దార్‌లు పుల్లయ్య, నాగరాజు, శిరీష, కృష్ణప్రసాద్‌లు పాల్గొన్నారు.

## భట్టి విజయాన్ని కాంక్షిస్తూ నందిని విస్తృత ప్రచారం

<u>*చింతకాని, నవంబర్ 07, ప్రభాతవార్త*</u>



మండలంలోని నేరడ గ్రామంలో అమ్మ ఫౌండేషన్ చైర్మన్, మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని తన కుమారుడు సూర్య విక్రమాదిత్యతో కలిసి మంగళవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధిర అభివృద్ధికి మల్లు భట్టి విక్రమార్క మాత్రమే శ్రీరామ రక్ష అని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో లేకపోయినా ప్రతి పక్ష ఎమ్మెల్యేగా ప్రజా సమస్యలపై నిత్యం పోరాడుతున్నారని అన్నారు. అలాంటి నిఖార్సు అయిన వ్యక్తిని కాపాడుకోవడం మన అందరి బాధ్యత అన్నారు. మధిర నియోజకవర్గంలో ఆయన చేసిన అభివృద్ధి నేటికీ సజీవ సాక్ష్యాలుగా కనిపిస్తున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ భట్టి విక్రమార్కను ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. నేరడ గ్రామ శాఖ ఆధ్వర్యంలో వారికి ఘనంగా స్వాగతం పలికి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వర్లు, మడుపల్లి భాస్కర్,సర్పంచ్ ఈశ్వరమ్మ, గ్రామశాఖ అధ్యక్షులు మంకెన నాగేశ్వర్‌రావు, ఆలిస్యం వెంకయ్య, కోట నాగేశ్వర్‌రావు, నున్నా వీరయ్య, వంకాయలపాటి మాదవరావు, సీపీఐ నాయకులు గోపాలరావు, మందడపు శ్రీను, చిన్నప్ప, దోమకొండ గోవింద్, కనకపూడి రాములు,సుబానీ, గాందీనగర్ రమేష్, అబ్జల్, నున్నా నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



# చెక్ పోస్టుల వద్ద పటిష్ట నిఘా చేపట్టాలి

**జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ విపి గౌతమ్**

<u>*ఖమ్మం,నవంబర్ 7, ప్రభాతవార్త :*</u> చెక్ పోస్టుల వద్ద పటిష్ట నిఘా చేపట్టాలని జిల్లా ఎన్నికల అదికారి, జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ మంగళవారం పేర్కొన్నారు. నూతన కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో పోలీస్ కమీనర్ విష్ణు ఎస్ వారియర్‌తో కలిసి సీఆర్పీఎఫ్ కంపెనీల కమాండెంట్‌లతో భద్రతపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... సీఆర్పీఎఫ్ బలగాలను ఎన్నికల ముందు ఈవిఎంల స్ట్రాంగ్ రూంల భద్రత చెక్ పోస్టుల వద్ద వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ వద్ద సంబంధిత ఆర్వోతో తనిఖీకి వచ్చే అధికారుల, రాజకీయ పార్టీలు తదితరాల జాబితా తీసుకొని వారిని మాత్రమే అనుమతించాలన్నారు. స్ట్రాంగ్ రూమ్‌ల భద్రతా విషయమై అడిగి తెలుసుకున్నారు. కమీషనింగ్‌కి ఈవిఎంలను స్ట్రాంగ్ రూమ్ దగ్గరే ఉన్న గదిలో చేపట్టి తిరిగి భద్రపర్చుతారని, పోలింగ్ తేదీకి ఒకరోజు ముందు పోలింగ్ కేంద్రానికి తరలిస్తారని వారు తెలిపారు. డబ్బు, మద్యం, బహుమతుల ప్రభావం ఎన్నికల్లో నిరోధించుటకు చెక్ పోస్టుల వద్ద వాహనాల తనిఖీ పకడ్బందీగా చేపట్టాలన్నారు. ప్రభుత్వ అధికారుల, రాజకీయ నాయకుల వాహనాలు, అంబులెన్స్ గూడ్స్ లాంటి అన్ని రకాల వాహనాల తనిఖీలు చేయాలన్నారు. సమస్యాత్మక గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్‌సింగ్, అదనపు డీసీపీ ప్రసాదరావు, ఏసీపీ గణేస్, సీఆర్పీఎఫ్ కమాండెంట్లు పాల్గొన్నారు.

# ఓటుహక్కు అందరి బాధ్యత : డీఐఈవో సులోచనారాణి




**ములకలపల్లి, నవంబర్ 7 ప్రభాతవార్త :**
ఓటుహక్కు అందరి హక్కు, బాధ్యతని, ఓటుపై అవగాహన పెంచుకోవాలని డీఐఈవో సులోచనారాణి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన ములకలపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఓటుహక్కు వినియోగంపై సెల్ఫీ పాయింట్‌ను ప్రారంభించి అనంతరం విద్యార్థులతో కలిసి సెల్ఫీ దిగి అవగాహన కల్పించారు. జిల్లాలో నూరుశాతం పోలింగ్ జరగాలనే లక్ష్యంతో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక అలా నేతృత్వంలో విస్తృతంగా అవగాహన కల్పించారని తెలిపారు. ప్రధానంగా యువతను లక్ష్యంగా చేసుకుని కళాశాలలో ఓటుహక్కు వినియోగంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో ఎక్కడైనా అక్రమాలకు పాల్పడితే ఫిర్యాదు చేయడానికి స్మార్ట్‌ఫోన్ నుంచి గూగుల్ ప్లే స్టోర్‌లో సి విజిల్ యాప్ డౌన్‌లోడ్ చేసుకుని ఫిర్యాదు చేయాలని చెప్పారు. అలాగే 1950 కంట్రోల్ రూమ్‌కు ఫోన్‌చేసి 24 గంటలూ కాల్‌చేసి సంప్రదించ వచ్చున్నారు. ఫిర్యాదుదారుల సమాచారం గోప్యతగా ఉంటుందని చెప్పారు. రానున్న ఎన్నికల్లో ఓటుహక్కు పొందిన ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటుహక్కు వినియోగించుకుని ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మయ్య, ఏఎస్‌వో వెంకటేశ్వర్లు, కళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, అధ్యాపకులు రాణి, కుమార్, రామకృష్ణ, చంద్రమౌళి, రంజిత్, సుచరిత, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




## పీహెచ్‌సీలో ఆశాడే

**చంద్రుగొండ, నవంబర్ 7 - ప్రభాతవార్త:**



మండలంలోని చంద్రుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ కే.తనూజ ఆధ్వర్యంలో మంగళవారం ఆశాడే నిర్వహించారు. అప్పుడే పుట్టిన బిడ్డను సంరక్షణ ఆవశ్యకత గురించి ఆశాలకు చెప్పారు. హెచ్‌బీవైసీ హోం బెస్ట్ కేర్ ఫర్ యంగ్ చైల్డ్ కిట్‌లను అందజేశారు. డాక్టర్ వెంకటప్రకాష్, సీహెచ్‌ఎన్ చంద్రకళ, హెల్త్ సూపర్‌వైజర్ ఇమాం, పద్మ, ఫార్మాసిస్టు లక్ష్మీ, ఎల్‌టీ కిరణ్, ఆశాలు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా కేవీ రంగాకిరణ్

**కొత్తగూడెం, నవంబర్ 7 - ప్రభాతవార్త:**



భారతీయ జనతాపార్టీ జిల్లా అధ్యక్షుడిగా కేవీ రంగాకిరణ్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి నియమించారు. ఈ మేరకు ఆయనకు నియామక పత్రాన్ని అందించారు. బీజేపీ సిద్ధాంతం, ఆదర్శకాలకు అంకితమై, నీతి నిజాయితీ, నిబద్ధత, క్రమశిక్షణ, చిత్తశుద్ధితో వ్యవహరిస్తారని, సహచర కార్యకర్తలు, పార్టీ కమిటీలతో కలిసి అన్ని కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటారని, మీ జిల్లాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి ఉద్యమాలు చేపట్టడం ద్వారా పార్టీని సంస్థాగతంగా పటిష్టపర్చి అన్ని వర్గాలతో మరింత విస్తరించడానికి కృషి చేస్తారని ఆశిస్తున్నారు.

## అనుమతులు లేకుండా ఇసుక తరలింపు

### -రెండు లారీలు సీజ్ చేసిన ఫారెస్టు అధికారులు

**ములకలపల్లి, నవంబర్ 7 ప్రభాతవార్త :**
ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమార్కులు ఇసుకను అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తరలిస్తున్న రెండు లారీలను ఫారెస్టు అధికారులు మంగళవారం సీజ్ చేసి ఫారెస్ట్ డిపోకు తరలించారు. పాల్వంచ రేంజర్ అనిల్ తెలిపిన వివరాల ప్రకారం...అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు పాల్వంచ రేంజ్ పరిధిలోని మాధారం అటవీప్రాంతంలో నిఘా ఉంచి పాల్వంచ నుంచి దమ్మపేట వైపు వెళుతున్న రెండు ఇసుక లారీలను నిలిపి తనిఖీలు నిర్వహించి వారి వద్ద సరైన పత్రాలు లేకపోవడంతో పాటు కాలం చెల్లిన పత్రాలు మాత్రమే ఉండటంతో రెండు ఇసుక లారీలను సీజ్ చేసి పాల్వంచ ఫారెస్టు రేంజ్ కార్యాలయాన్ని తరలించినట్లు ఆయన తెలిఆరు. నిబంధనలకు విరుద్ధంగా ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## అవకాశవాద డబ్బు రాజకీయాలను తిప్పికొట్టాలి

### - సమస్యలపై సమగ్ర అవగాహన కలిగిన నాయకులను చట్టసభలకు పంపించాలి

### - బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్

**కొత్తగూడెం, నవంబర్ 7 - ప్రభాతవార్త:**



అవకాశవాద డబ్బు రాజకీయాలను నియోజకవర్గ ఓటర్లు తిప్పికొట్టాలని బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి అడ్వకేట్ యెర్రా కామేష్ కోరారు. మంగళవారం మన కొత్తగూడెం - మన కామేష్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 12, 23, 24 వార్డుల్లో ఇంటింటికీ ఎన్నికల ప్రచారం నిర్వహించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ... ఈ నెల 30వ తేదీన జరగనున్న ఎన్నికల్లో కొత్తగూడెం నియోజకవర్గంలో అవకాశవాద డబ్బు మదం, డబ్బు అహంకారం ఒకవైపు స్వచ్ఛమైన నీతివంతమైన రాజకీయాలో ఇంకోవైపు మధ్య పోటీ జరుగుతుందన్నారు. ప్రజలు ప్రస్తుత రాజకీయ సమీకరణాలు, మార్పులను నిశితంగా పరిశీలిస్తూ భావి భవిష్యత్తును నిర్దేశించడంలో చైతన్యవంతంగా వ్యవహరిస్తూ ఓటు అనే ఆయుధంతో తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ వ్యాప్తంగా అనేక ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చి వాటి పరిష్కారం కోసం నిరంతరం బీఎస్పీ ఉద్యమించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గంధం మల్లికార్జున్‌రావు, సాయి, నాగుల రవికుమార్, గుడివాడ రాజేందర్, ఏడెల్లి మార్తమ్మలు పాల్గొన్నారు.

## కూనంనేని నామినేషన్ కార్యక్రమానికి భారీగా తరలిరావాలి: సాబీర్‌పాషా

**కొత్తగూడెం, నవంబర్ 7 - ప్రభాతవార్త:**
కాంగ్రెస్, సీపీఎం, టీజేఎస్ బలపరుస్తున్న సీపీఐ కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిగా బుధవారం కూనంనేని సాంబశివరావు నామినేషన్ దాఖలు చేయనున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా తెలిపారు. మంగళవారం శేషగిరిభవన్‌లో ఆయన మాట్లాడుతూ... అవినీతి, కుటుంబ పాలనను గద్దెదించే ఆవశ్యకత రాష్ట్రంలో ఏర్పడిందని, మతోన్మాద బీజేపీకి రాష్ట్రంలో స్థానం లేదని, ఆ పార్టీకి రాష్ట్రంలో ఉనికి లేదన్నారు. ఏజెన్సీ జిల్లాకు కేంద్రమైన కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం నియోజకవర్గంలో ప్రజా గొంతుకను అసెంబ్లీకి పంపాలని ప్రజలను కోరారు. నామినేషన్ కార్యక్రమానికి సీపీఐ, కాంగ్రెస్, సీపీఎం కేంద్ర, రాష్ట్ర నాయకులు నారాయణ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, భాగం హేమంతరావు, తమ్మినేని వీరభద్రం, పోట్ల నాగేశ్వరరావు, పోటు ప్రసాద్, నాగా సీతారాములు, అయోధ్య, రావులపల్లి రాంప్రసాద్, కనకయ్యతో పాటు కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, టీజేఎస్ జిల్లా నాయకత్వం హాజరవురతున్నట్లు తెలిపారు.

## శ్రీచైతన్య పాఠశాలలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా సేఫ్టీ ఆన్ రోడ్ ర్యాలీ

**చుంచుపల్లి, నవంబర్ 7 - ప్రభాతవార్త:**




స్థానిక విద్యానగర్ బ్రాంచ్ శ్రీచైతన్య పాఠశాలలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా సేఫ్టీ ఆన్ రోడ్‌లో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా యాజమాన్యం శ్రీధర్, శ్రీవిద్య సేఫ్టీ ఆన్‌రోడ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. నిర్వహణ కర్తలుగా ఏజీఎం జయప్రకాష్, కో ఆర్డినేటర్ వెంకట్‌లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి ఎస్సై వెంకటేశ్వర్లు, ఏహెచ్‌టీయూ ఎస్సై వి.శ్రీనివాసరావు, షీటీమ్ ఎస్సై రమాదేవి, పీసీలు రాంబాబు, మల్లికమ్మ, చక్రధర్, హెడ్ కానిస్టేబుల్ నాగయ్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... విద్యార్థుల్లో ఇప్పటి నుంచే ట్రాఫిక్ నిబంధనలు మీద శిక్షణ అవసరం అని పిల్లల్లో నైతిక విలువలు పెంపొందిస్తూ చేసే ఈ కార్యక్రమం ప్రశంసనీయమని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలపై అవగాహనతో పాటు ఆడవారి రక్షణ బాధ్యతల గురించి ప్రతీ తరగతిలో ప్రసంగించారు. ప్రిన్సిపాల్ వీరన్న, డీన్ కవితా జ్యోతి, సిబ్బంది పాల్గొన్నారు.

## త్రివేణిలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

**లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 7 - ప్రభాతవార్త:**
స్థానిక లక్ష్మీదేవిపల్లిలో ఉన్న త్రివేణి పాఠశాల ప్రాంగణంలో జాతీయ సైన్స్ డేను నిర్వహించారు. నోబెల్ బహుమతి గ్రహీత, భారతరత్న పురస్కారం, లెనిన్ శాంతి బహుమతి అందుకున్న భారతీయ భౌతిక శాస్త్రవేత్త సర్ సీవీ రామన్ జన్మదినాన్ని జాతీయ సైన్స్ దినోత్సవంగా నిర్వహించుకుంటున్నట్లు త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి అన్నారు. ఈ కార్యక్రమంలో జగదీష్, సీఆర్‌వో మురళీకృష్ణ, ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్‌సింగ్, వైవీ సురేష్, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య తదితరులు పాల్గొన్నారు.



# కలిసి నడుద్దాం... బీఆర్ఎస్‌ను ఓడిద్దాం

**-సిపిఐ సమావేశానికి హాజరై**

**మద్ధతు కోరిన పొంగులేటి**

**ప్రభాతవార్త, ఖమ్మం, నవంబర్ 7**

కాంగ్రెస్,సిపిఐ పార్టీల నిర్ణయం మేరకు కలిసి నడుద్దామని మాయల మరాఠీగా పేరొందిన కేసీఆర్‌ను, బీఆర్ఎస్‌ను ఓడిద్దామని మాజీ ఎంపీ, పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది స్థానాలలో సిపిఐ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. సిపిఐ పాలేరు నియోజకవర్గ సమావేశం మంగళవారం ఖమ్మం పార్టీ కార్యాలయంలో జరుగుతుండగా అక్కడకు చేరుకొని మద్ధతు కోరారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రత్యేక పరిస్థితులు నెలకొన్నాయని, బీఆర్ఎస్‌ను తప్పక




ఓడించాల్సిన పరిస్థితులలో కాంగ్రెస్ పార్టీలో చేరి పాలేరు నియోజకవర్గంలో పోటీ చేస్తున్నామన్నారు. సిపిఐ, కాంగ్రెస్ ఉమ్మడిగా పోటీ చేస్తున్న నేపథ్యంలో ప్రతి నియోజకవర్గం, ప్రతి గ్రామంలోను ఉమ్మడి కార్యాచరణ రూపొందించుకుని ఐక్యంగా ముందుకు పోవాలని పొంగులేటి కోరారు. కేసీఆర్ ధనబలంతో ముందుకొస్తున్నాడని, దానిని ఎదిరించి నిలబడాల్సిన అవసరం ఉందన్నారు. కూనంనేని సాంబశివరావు కొత్తగూడెం నుంచి పోటీ చేస్తున్న నేపథ్యంలో ఆయన గెలుపు కోసం తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. కొత్తగూడెంతో తనకు ప్రత్యేక అనుబంధం ఉన్నదని తొలుత తాను పోటీ చేయాలని భావించానని, జిల్లా రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో పాలేరుకు వచ్చానని ఆయన తెలిపారు. అదృష్టవశాత్తు ఉమ్మడి అభ్యర్థిగా కొత్తగూడెం నుంచి సాంబశివరావు పోటీ చేయడం సంతోషకరమని ఐక్యతను చాటి మొత్తం జిల్లాలోని 10 స్థానాలలో గెలిచి సిపిఐ, కాంగ్రెస్ సత్తా చాటాలని పొంగులేటి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలసాని లక్ష్మీనారాయణ, లేళ్ళ వెంకటరెడ్డి, సిపిఐ నాయకులు బాగం హేమంతరావు, పోటు ప్రసాద్, దండి సురేష్, మహ్మద్ మౌలానా, సిద్ధినేని కర్ణకుమార్, ఆజ్మీర రామ్మూర్తి, కర్నాటి బాను ప్రసాద్, మిడికంటి వెంకటరెడ్డి, పుచ్చకాయల కమలాకర్ పాల్గొన్నారు.



## కేటీపీఎస్‌ను సందర్శించిన అధికారులు

**పాల్వంచ, నవంబర్ 7 – ప్రభాతవార్త:**



పాల్వంచలోని కేటీపీఎస్ 5,6 దశల కర్మాగారాన్ని జాయింట్ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఎం.మోహన్‌బాబు, డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఎం.వెంకన్నలు మంగళవారం సందర్శించారు. అనంతరం ఐటీ కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన సేఫ్టీ కమిటీ మీటింగ్‌లో పాల్గొని కర్మాగారం, కార్మికుల భద్రతపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సీఈ ఎం.ప్రభాకర్‌రావు, ఇంచార్జి ఎస్ఈ డి.వరప్రసాద్, ఎస్ఈలు జీవీ ధర్మారావు, పి.కృష్ణ, మోక్షవీర్, ఫైర్ సేఫ్టీ డీఈ సమ్మయ్య, ఏడీఈలు నాగయ్య, శేషసాయి, బాగం రాధాకృష్ణ, ఏఈలు నాగరాజు, రజిని, సేఫ్టీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## కోల్ ట్రాన్స్‌పోర్టులో కేసీహెచ్‌పీ కీలక పాత్ర

**-మణుగూరు ఏరియా రక్షణ పక్షోత్సవాల్లో**

**జీఎం(ఈఅండ్ఎం)వై.రఘురాంరెడ్డి**

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 7 :**

కోల్ ట్రాన్స్‌పోర్టులో కేసీహెచ్‌పీ కీలక పాత్ర పోషిస్తుందని మణుగూరు ఏరియా రక్షణ పక్షోత్సవాల్లో జీఎం(ఈఅండ్ఎం) వై.రఘురాంరెడ్డి అన్నారు. ఆయన మంగళవారం రక్షణ పక్షోత్సవాల్లో భాగంగా మణుగూరు ఏరియా కేసీహెచ్‌పీ సందర్శించి పరిశీలించారు. ప్రతి క్షణం ఎంతో విలువైందని, యంత్రాల పనితీరు అనుక్షణం పర్యవేక్షించాలన్నారు. పని ప్రదేశాల్లో రక్షణ సూత్రాలు పాటిస్తూ సకాలంలో కోల్ ట్రాన్స్‌పోర్టు అయ్యేలా పని చేయాలన్నారు. అనంతరం కేసీహెచ్‌పీ ఉద్యోగులు ప్రదర్శించిన నాటిక తిలకించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం ఈసం కృష్ణయ్య, ఏజీఎం (ఈఅండ్ఎం) నర్సిరెడ్డి, సేఫ్టీ అఫీసర్ వెంకటరమణ, డీజీఎం మదన్‌నాయక్, టి.రాంబాబు, తనిఖీ బృందం సభ్యులు నరేంద్రకుమార్, శ్రీనివాస్, ఆంజనేయప్రసాద్, శ్రీనివాసరావు, కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేస్తా.. ఆశీర్వదించండి



**-అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లోకి చేరికలు**

**-ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 7 :**

అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తా మరోసారి ఆశీర్వదించాలని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు మండలంలోని తోగ్గూడెం గ్రామంలో, మణుగూరు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అన్ని వర్గాల అభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యం అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, పినపాక నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి చూసి ఆకర్షితులై ఇతర పార్టీల నుండి బీఆర్ఎస్ పార్టీలోకి పెద్ద ఎత్తున చేరుతున్నారని అన్నారు. మూడో సారి బీఆర్ఎస్ పార్టీదే అధికారం అని నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. తొలుత తోగ్గూడెం గ్రామంలో 30 కుటుంబాలు, మండల పార్టీ కార్యాలయంలో విజయనగరంకు చెందిన 20 కుటుంబాల వారు బీఆర్ఎస్ పార్టీలో చేరగ గులాబీ కండువా కప్పి ఆయన పార్టీలోకి ఆహ్వానించారు.

## పినపాకలో నాలుగో రోజు రెండు నామినేషన్లు





**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 7 :**

ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా నామినేషన్ల ప్రక్రియ నిర్వహిస్తున్నారు. పినపాక నియోజకవర్గంలో మంగళవారం రెండు నామినేషన్లు దాఖలు అయ్యాయి. సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ తరుపున ఈసం కృష్ణ, స్వతంత్ర అభ్యర్థిగా పూనెం రంగయ్య నామినేషన్ పత్రాలు మణుగూరు తహసీల్దార్ కారానయలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్‌కు అందజేశారు. ఈ నెల 10 వరకు నామినేషన్ల ప్రక్రియ జరగనుండగా ప్రతి రోజు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు పినపాక నియోజవర్గం మణుగూరు కేంద్రంలో రిటర్నింగ్ అధికారి నామినేషన్లు స్వీకరించడం జరుగుతుంది. మణుగూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ సంప్రదించి నామినేషన్‌కు సంబంధించిన వివరాలు తెలుసుకోవచ్చు ఎన్నికల అధికారులు తెలిపారు. ఇప్పటి వరకు పినపాక నియోజకవర్గంలో ఐదుగురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారి తెలిపారు.

## నా బండి ఖమ్మంలోనే తిరుగుతుంది

**-ప్రజలకు ఆపద ఉన్నది అంటే అక్కడ అజయ్ ఉంటాడు**

**-తుమ్మల ఏనాడైనా కళ్యాణలక్ష్మీ చెక్కును స్వయంగా తీసుకువచ్చి ఇచ్చిండా**

**-ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**



నా బండి ఖమ్మంలోనే తిరుగుతుంది, ఖమ్మంలో ఉంటదని ఖమ్మం నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. పార్టీ టౌన్ అధ్యక్షుడు పగడాల నాగరాజు ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో వైఎస్సార్సీపీ నుండి గుండ్ల విజయ్, భవాని, గుండ్ల సురేష్, వంశీ, మాగి ఉమేష్, తమిళ్ మాస్టర్ తో పాటు మొత్తం 50 మంది వైఎస్సార్సీపీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల బండి ఖమ్మంలో ఉండదని, గండుగులపల్లి పోయి బైపాస్ రోడ్డు మీదగా హైదరాబాద్ పోతుందని ఎద్దేవా చేశారు. అజయ్ బండి ఖమ్మం నగరంలో పేదల ఇంటి చుట్టూ, వారి సమస్యల చుట్టూ, వారు అభివృద్ధి కోసమే తిరుగుతుందని అన్నారు. ఎమ్మెల్యేగా ఉన్నపుడు అలానే తిరిగిన అని అన్నారు. ప్రజలకు ఆపద ఉన్నది అంటే ఇక్కడ అజయ్ ఉన్నాడని, అది మున్నేరు వరద, కరోనా, కళ్యాణ లక్ష్మీ చెక్కులు ఇలా మరే ఇతర అవసరం అయినా నేను అక్కడే ఉన్నా అని వివరించారు. నేను కళ్యాణ లక్ష్మీ చెక్కులు ప్రతి పేద వాడి ఇంటికి వెళ్ళి చెక్కు ఇచ్చి వచ్చిన అని, ఇవ్వాళ చాలా పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్న తుమ్మల నాగేశ్వరరావు చరిత్రలో ఏ నాడైన కళ్యాణలక్ష్మీ చెక్కు తీస్కుని మోటార్ సైకిల్‌పై వెళ్ళి ఇచ్చిండా అని ప్రశ్నించారు. ఇవాళ మొత్తం అతనేదో చేసినట్లు చిలువలు పలవలు మాట్లాడుతున్నాడని, కాసింత బుద్ది ఉండాలి కదా, కాస్త జ్ఞానం ఉండలి కదా, మరి ఇంత అజ్ఞనంగా మాట్లాడితే ఎలా, ప్రజలు అన్ని గమనిస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో త్రీ టౌన్ బీసీ సెల్ అధ్యక్షులు వసంత్ బాబు, త్రీ టౌన్ సెక్రెటరీ నాగనబోయిన నాగరాజు, ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యుడు పల్లా రాజశేఖర పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరికీ అందించిన పార్టీ బీఆర్ఎస్

**-ఇంకా భవిష్యత్‌లో అన్ని పథకాలు అందజేస్తాం**

**-బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించండి**

**-బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం ఎమ్మెల్యే అభ్యర్థి పువ్వాడ అజయ్**



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

ఖమ్మం నగరం 51, 52వ డివిజన్ నందు నాయిబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షుడు నంజ్యాల నర్సింహారావు, ఎం.హరినాథ్, దోమకొండ నాగేశ్వరరావు, అలాటి వెంకట అప్పయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఖమ్మం నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని మాట్లాడారు. 44వ డివిజన్ నందు ఖమ్మం జిల్లా ఫ్లవర్స్ మర్చంట్ ఆధ్వర్యంలో ఎర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని, ప్రసంగించారు. పేద, వెనుకబడిన వర్గాల ప్రజల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకాన్ని ఖమ్మం నగరంలోని ఇంటింటికి అందించిన ప్రభుత్వం మన బీఆర్ఎస్ ప్రభుత్వమే అని అన్నారు. గడచిన నాలుగేళ్లలో పేద ప్రజల అభ్యున్నతిని కాంక్షించి అన్ని పథకాలు ప్రజలకు విరివిగా అందజేశామని, ఇంకా భవిష్యత్‌లో అన్ని పథకాలు అందజేస్తామని పేర్కొన్నారు. కొత్తగా ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ అభ్యర్థి చేసింది ఏమీ లేనప్పటికీ కేవలం అబద్ధాలు ప్రచారం చేసి ప్రజలను మళ్ళీ వెనక్కి నెట్టాలని చేస్తున్న ప్రయత్నాలను విజ్ఞులైన మీరందరూ గమనించి వాళ్ళను తరిమికొట్టాలని కోరారు. మన రాష్ట్రానికి పట్టిన పీడ కాంగ్రెస్ పార్టీ అని, ఇప్పుడు వస్తున్న తుమ్మల ఖమ్మం జిల్లాకు, ఖమ్మం నగరానికి చేసింది ఏమీ లేదన్నారు. మన బీఆర్ఎస్ పార్టీని మనం కాపాడుకుని గెలిపించుకోవడం ద్వారానే మన మనుగడ ఉంటుందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

ఈ సమావేశంలో కార్పొరేటర్‌లు శీలంశెట్టి రమా వీరభద్రం, బుర్రి వెంకట్ కుమార్, పొన్నం వెంకటేశ్వర్లు, సూత్రాల శ్రీనివాస్, తిరులమరావు, జక్కుల లక్ష్మయ్య, పిన్ని కోటేశ్వరరావు, పల్లా రాజశేఖర తదితరులు పాల్గొన్నారు. 44వ డివిజన్ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకట రమణ, తాజ్ ఉద్దీన, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శి జాని, తిరుమలరావు, శ్రీనివాస్ నాయక్, ఫ్లవర్స్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు మైముద్, సర్దార్, మోయిన్, ఖాజా, ఇంతియాజ్, బాబా, రంజాన్ అలీ తదితరులు పాల్గొన్నారు.






## బిఆర్ఎస్ పార్టీకి బిగ్‌షాక్

**- 28వ డివిజన్ కార్పొరేటర్ దంపతులు రాజీనామా**

**- తుమ్మల సమక్షంలో చేరిక**

**ప్రభాతవార్త ఖమ్మం, నవంబర్ 7:**

ఖమ్మం నగర 28వ డివిజన్ కార్పొరేటర్ దంపతులు గజ్జెల లక్ష్మీవెంకన్న దంపతులు రాజీనామ చేయడంతో బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో అధికార పార్టీ కార్పొరేటర్ దంపతులతో పాటు వారి అనుచరులు కాంగ్రెస్‌లో చేరిన వారందరికీ మెడలో కండువాలు వేసి స్వాగతించారు తుమ్మల నాయకత్వంలోని ఖమ్మం నగరం ప్రశాంతంగా ఉంటుందని భావించి అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పాటుపడతామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు జావీద్, కార్పొరేటర్లు మురళి, సైదులు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## అసెంబ్లీ ఎన్నికల బరిలో స్వతంత్ర అభ్యర్థులు

**- నామినేషన్లు వేసిన పలువురు**

**ప్రభాతవార్త ఖమ్మం, నవంబర్ 7:**

తెలంగాణ సాదారణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఈ నెల 30వ తేదీన జరుగుతున్న తరుణంలో మంగళవారం పలువురు స్వతంత్ర అభ్యర్థులు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆదర్శ్‌సురభి ఎదుట నామినేషన్లు వేశారు. ఖమ్మం నియోజకవర్గానికి స్వతంత్ర అభ్యర్థిగా బిసి జెఎసి జిల్లా అధ్యక్షులు పాల్వంచ రామారావు నామినేషన్ దాఖలు చేశారు. ఇదే స్థానానికి మరో ఇండిపెండెంట్ అభ్యర్థిగా రమావజ్జల రవికుమార్ నామపత్రాలు ఎన్నికల అధికారికి సమర్పించారు. ఆధార్ పార్టీ అభ్యర్థిగా కుక్కల నాగమణి నామినేషన్ దాఖలు చేశారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకుల విస్తృత ప్రచారం

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**



ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నటువంటి తుమ్మల నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ స్థానిక 25వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు మాజీ కార్పొరేటర్ వడ్డెబోయిన నరసింహారావు సారధ్యంలో హజరయ్యా నగర్, హరిజనవాడ, రిక్కా బజార్, అంభా భవాని గుడి, కుమ్మరి బజార్, చర్చి కాంపౌండ్ వీధులలో విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వడ్డబోయిన, ఏఐసీసీ ఇంచార్జి అమర్ జానీ బేగం, జ్యోతిర్మఇయ, చోటే బాబా మాట్లాడుతూ.. తుమ్మల నాగేశ్వరరావు గెలిచిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే కర్ణాటక తరహాలో కళ్యాణ లక్ష్మి పథకం కింద మహిళలకు నగదుతోపాటు తులం బంగారం, గ్యాస్ సిలిండర్, మహిళలకు నెలకు రూ,2500 పథకాల గురించి మహిళలకు వివరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జ్ తుంబురు రామిరెడ్డి, డివిజన్ అధ్యక్షులు దాసరి పూర్ణ, సెక్రటరీ నాగిశెట్టి రాధాకృష్ణ, బీసీ సెల్ నాయకులు బండారు శ్రీను, ఎస్‌సీ సెల్ నాయకులు భూషణం, అనిశెట్టి గిరి, రాకొండ కృష్ణ, ఎస్‌కే కాజా, గార్ల వెంకన్న, కవి ప్రేమ్‌కుమార్, ఉపేందర్, లతీఫ్ బి బ్యూలా, సైదాబీ, పుష్ప, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులా....కార్యకర్తలా

**- వికలాంగత్వాన్ని అవమానిస్తారా**

**- దివ్యాంగుడిని నాలుక కోస్తా అంటారా**

**- కాంగ్రెస్ కార్యకర్త సాబీర్ పై దౌర్జన్యం**

**- వన్‌టౌన్ సిఐ స్వామి తీరుపై ఆగ్రహం**

**- తుమ్మల తనయుడు యుగంధర్ హెచ్చరిక**

**ప్రభాతవార్త ఖమ్మం నవంబర్ 7:**



రాజకీయాలకతీతంగా ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులే అధికార పార్టీకి కార్యకర్తలా వ్యవహరిస్తూ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ యువకుడిని బెదిరించి బైండోవర్ కేసు పేరుతో స్టేషన్‌కు తీసుకువెళ్లి రౌడీ షీట్ ఓపెన్ చేస్తామని ఖమ్మం వన్‌టౌన్ సిఐ స్వామి తీరుపై మాజీ మంత్రి కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు యుగంధర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఖమ్మం వన్‌టౌన్ ప్రాంతానికి చెందిన 41వ డివిజన్ కాంగ్రెస్ కార్యకర్త సాబీర్ పై పోలీసులు దుర్భాషలాడారని సమాచారం తెలుసుకున్న యుగంధర్ అక్కడికి చేరుకుని సంఘటనకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. అనంతరం పోలీస్‌స్టేషన్ ఎదుట మీడియాతో మాట్లాడుతూ బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన మైనారిటీ యువకుడు దివ్యాంగుడు కావడంతో నాలుక కోస్తామని వికలాంగత్వాన్ని అవమానించడం ఏంటని యుగంధర్ ప్రశ్నించారు. నీకు కాలే సక్రమంగా లేదని స్టేషన్‌కు పిలిపించి గంజాయి కేసు రౌడీ షీట్ కేసుల్లో ఇరికిస్తామని బెదిరించడంతో భయపడిన మైనారిటీ యువకులు తమకు న్యాయం చేయాలంటూ తనను కలవడంతో తాను అన్ని కోణాల్లో సిఐ తొందరపాటు చర్యను తీవ్రంగా ఖండిస్తు చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ఇలాంటి ఘటనలు పువరావృతం కాకుండా చూసుకోవాలని మైనారిటీ యువకులను కేసుల పేరుతో వేదిస్తే ఇలాంటి ఆటలు సాగవని యుగంధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జావీద్, ఆశ్రిత్, సాదు, కార్పొరేటర్లు చావా నారాయణరావు, కమర్తపు మురళి ఆ ప్రాంత ముస్లిం మైనారిటీ యువకులు పాల్గొన్నారు.

# పలువురిని కలిసి మద్దతు కోరిన కూనంనేని

**ఖమ్మం, ప్రభాతవార్త**



భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు మంగళవారం ఖమ్మంలో పలువురిని కలిసి మద్ధతుకోరారు. తొలుత సిపిఐ(ఎంఎల్) ప్రజాపంధా కార్యాలయంకు చేరుకొని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారవును కలిశారు. కాంగ్రెస్, సిపిఎం మద్ధతుతో పోటీ చేస్తున్న తనకు ప్రజాపంధా మద్ధతు ఇవ్వాలని కోరారు. పోటు రంగారావు సాంబశివరావు అభ్యర్థిత్వం పట్ల సానుకూలంగా స్పందించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంను కలిశారు. తనకు మద్ధతు తెలపడం పట్ల సిపిఎంకు కూనంనేని కృతజ్ఞతలు తెలిపారు. ఇరువురు రాష్ట్ర కార్యదర్శులు వర్తమాన రాజకీయాలపై కొద్దిసేపు చర్చించారు. కాంగ్రెస్ ప్రచార కమిటీ కో-చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కూనంనేని నేతృత్వంలోని సిపిఐ బృందం కలిసింది. కొత్తగూడెం నియోజకవర్గంలోని పరిణామాలపై పొంగులేటి, సాంబశివరావు చర్చించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రానున్న ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపైన ఇరువురు నాయకులు చర్చించారు. కూనంనేని వెంట సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, నాయకులు జమ్ముల జితేందర్‌రెడ్డి, కూనంనేని కలిసిన వారిలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, పాలడుగు భాస్కర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పొంగులేటి ప్రసాద్‌రెడ్డి, ప్రజాపంధా నాయకులు ఆవుల ఆవుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.




# సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు దీపావళి బోనస్ చెల్లించాలి

**-మణుగూరు ఏరియా ఐఎఫ్‌టీయూ**

**అధ్యక్షులు మంగీలాల్**

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 7 :*



సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు దీపావళి బోనస్ చెల్లించాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(ఐఎఫ్‌టీయూ) మణుగూరు ఏరియా అధ్యక్షులు ఏ.మంగీలాల్ అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ఏరియాలో సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం సాధిస్తే సింగరేణి కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేస్తానని నమ్మబలికిన సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ నిలబెట్టుకోలేదన్నారు. హైపర్ కమిటీ వేతనాల ఊసే లేదన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు న్యాయం చేయాలని, సింగరేణి సంస్థ యాజమాన్యం ప్రత్యేక చొరవ తీసుకుని దీపావళి బోనస్ కాంట్రాక్టు కార్మికులు చెల్లిస్తే సంతోషంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో కె.రవికుమార్, నాగేశ్వరరావు, గురుమూర్తి, వెంకటనారాయణ, శంకర్‌నాయక్, గోపి, శివరామకృష్ణ, నాగరాజు, శ్రీనివాస్, రామకృష్ణ, బావ్‌సింగ్, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు పీహెచ్‌సీని సందర్శించిన క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ శ్రీనివాస్

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 7 :*



మణుగూరు పీహెచ్‌సీ, డీఎంసీలను మంగళవారం జిల్లా క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ శ్రీనివాస్ సందర్శించి రికార్డులు పరిశీలించారు. అనంతరం ఆయన ఆశా డే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. టీబీ టెస్టింగ్, డ్రగ్స్ రియాక్షన్‌లపై అవగాహన కల్పించారు. టీబీ స్క్రీనింగ్, టీబీ నోటిఫికేషన్ శాంపిల్స్ ట్రాన్స్ ఫర్ టూ నాట్ ల్యాబ్ తదితర అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్స్, ల్యాబ్ టెక్నీషియన్స్, ఫార్మసిస్ట్, డేటా ఎంట్రీ ఆపరేటర్స్ తదితరులు పాల్గొన్నారు.

## దీపావళి బోనస్ పట్ల హర్షం

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 7 :*




సకాలంలో సింగరేణి కార్మిక వర్గానికి దీపావళి బోనస్ అందడం పట్ల మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు హర్షం వ్యక్తం చేశారు. ఆయన మంగళవారం టీబీజీకేఎస్ కార్యాలయంలో ముఖ్యకార్యకర్తలతో మాట్లాడారు. ఈ నెల 30న సార్వత్రిక ఎన్నికలు ఉన్న నేపథ్యంలో టీబీజీకేఎస్ ప్రత్యేక చొరవతో పీఎల్‌ఆర్ దీపావళి బోనస్ పండగకు ఐదు రోజుల ముందే కార్మికుల బ్యాంకు ఖాతాల్లో యాజమాన్యం నగదు జమచేశారన్నారు. ఈ సమావేశంలో అబ్దుల్ రవూఫ్, వీరభద్రయ్య, కాపా శివాజీ, వర్మ, సీహెచ్‌వీ రెడ్డి, బానోతు కృష్ణ, అశోక్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కోసం పని చేసే న్యూడెమోక్రసీ అభ్యర్థులను గెలిపించాలి

**-న్యూడెమోక్రసీ పినపాక నియోజకవర్గ ఎన్నికల కన్వీనర్**

**ముక్తి సత్యం, న్యూడెమోక్రసీ అభ్యర్థి ఈసం కృష్ణ**

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 7 :*

ప్రజల కోసం పనిచ ఏసే న్యూడెమోక్రసీ అభ్యర్థులను గెలిపించుకోవాలని ఆ పార్టీ పినపాక నియోజవర్గ ఎన్నికల కన్వీనర్ ముక్తి సత్యం, అభ్యర్థి ఈసం కృష్ణ, జిల్లా ఉక్లా అన్నారు. మంగళవారం మణుగూరు తహసీల్దార్ కేంద్రంలో నామినేషన్ పత్రాలు సమర్పించిన అనంతరం పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. భూమి, భుక్తి, విముక్తి కోసం పోరాటం చేసే విప్లవ పార్టీలను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ నాయకులు గౌని నాగేశ్వరరావు, ఉమా, భూలక్ష్మీ, రవి, సురేష్, కృష్ణ, రంగయ్య, లాలయ్య, సత్యం, శేఖర్, చిరంజీవి, వయస్‌రెడ్డి, రాంబాబు, పాపారావు, రాధ, నాగయ్య, వేణు తదితరులు పాల్గొన్నారు.



## దానధర్మ ట్రస్ట్ భోజనం ప్యాకెట్లు పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 7 :*



మణుగూరు మండలంలో మంగళవారం దానధర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేదలకు, అనాథలకు భోజనం ప్యాకెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ఛైర్మన్ గంటా రాధ మాట్లాడుతూ ఆకలితో అలమటిస్తున్న అనాథలకు, నిరుపేదలకు కడుపు నింపాలనే ఆశయంతో ట్రస్ట్ ద్వారా భోజనం ప్యాకెట్లు అందజేయడం జరుగుతుందన్నారు. కొందరు ప్రముఖులు భోజనం ప్యాకెట్ల పంపిణీకి తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తున్నారని అన్నారు. మణుగూరు మండలంతోపాటు మున్సిపాలిటీలోని ప్రధాన కడళ్లల్లో నిరుపేదలకు, అనాథలకు భోజనం ప్యాకెట్లు తీసుకెళ్లి అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలి

**-పినపాక మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు**

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 7 :*



ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని అన్ని వర్గాల పేదలకు 6 గ్యారంటీ పథకాలు అందేలా కృషి చేస్తానని పినపాక మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు మండలం తోగ్గూడెం, అశ్వాపురం మండలంలో రామచంద్రాపురం గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మీ అమూల్యమైన ఓటు కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు. పేద ప్రజలకు మేలు జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. తొలుత ఆయా గ్రామాలకు చెందిన వివిధ పార్టీల వారు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, వైస్ ఎంపీపీ కేవీ రావు, కాకా అశోక్, వెంకట్రావ్‌గౌడ్, సామా శ్రీనివాసరెడ్డి, టీవీ సుబ్బారెడ్డి, వెంకట్‌రెడ్డి, ఏకాంబ్రం తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వృద్ధులు, దివ్యాంగులు

**ఓటుహక్కు ఇంటినుంచే**

**ఎంపిడీఓ చంద్రశేఖర్**

*పినపాక, నవంబర్ 07, ప్రభాతవార్త*

ఈనెల 30న జరగనుననన ఎన్నికల్లో అర్హులైన వృద్ధులు, దివ్యాంగులు తమ ఓటుహక్కును ఇంటి నుంచే వినియోగించుకునే అవకాశం ఉందని ఎంపిడీఓ చంద్రశేఖర్ తెలిపారు. అర్హులైన వృద్ధులు, దివ్యాంగులు బూత్ లెవల్ అధికారుల వద్ద ఫాం 12 డి తీసుకుని తమ వివరాలు నమోదు చేసి తిరిగి వారికే అందజేయాలని పినపాక ఎంపిడిఓ చంద్రశేఖర్ తఎలిపారు. ఎంపిడిఓ కార్యాయలంలో ఆయన మాట్లాడుతూ ఫాం 12డితో ఓటు వేసే వారి ఇంటికి బిఎల్‌ఓతో పాటు ఇద్దరు ఎన్నికల అధికారులు, ఒక పోలీసు అధికారి బ్యాలెట్ పేపర్, బాక్స్‌తో వెళ్తారన్నారు. ఇంట్లో కూడా రహస్యంగానే ఓటు వేయాల్సి ఉంటుందని ఈ ప్రక్రియను వీడియో గ్రాఫర్ రికార్డు చేస్తారని తెలిపారు.

## అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

*పినపాక, నవంబర్ 07, ప్రభాతవార్త*



కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సాధ్యమని పోట్లపల్లి సర్పంచ్, కాంగ్రెస్ నాయకురాలు తోలెం కళ్యాణి అన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు మంగళవారం పోట్లపల్లి పంచాయతీ పరిధిలోని ఎల్లాపురం గ్రామంలో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేసే సంక్షేమ పథకాలను వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని కరపత్రాల రూపంలో వివరించారు. ప్రచార కార్యక్రమంలో ఉప సర్పంచ్ కస్తూరి లింగయ్య, వార్డు సభ్యులు బడే కృష్ణ, తోలెం కృష్ణ, మాజీ ఎంపీపీ పడిగ నాగయ్య, మద్దెల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు గుర్తించి పరిష్కరించాలి

**ఎంపిఓ వెంకటేశ్వరరావు**

*పినపాక, నవంబర్ 07, ప్రభాతవార్త*

మండల వ్యాప్తంగా ఉన్న గ్రామ పంచాయతీలో ప్రజా సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే దిశగా కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఎంపిఓ వెంకటేశ్వరరావు ఆదేశించారు. మండలంలోని పలు గ్రామం పంచాయతీలో మంగళవారం వెంకటేశ్వరరావు పర్యటించారు. ఈ సందర్భంగా సీతంపేట, ఎల్చిరెడ్డిపల్లి, పాతరెడ్డిపాలెం, ఇ.బయ్యారం గ్రామ పంచాయతీలో పల్లె ప్రకృతి వనాలు, డంపింగ్ యార్డులను పంచాయతీ కార్యదర్శులతో కలిసి పరిశీలించారు. అనంతరం బోటిగూడెం గ్రామంలో మంచినీటి పైపులైన్ సమస్యను దగ్గరుండి పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు స్థానిక పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రతిపక్షాల హామీలు నమ్మి మోసపోవద్దు

**- అభివృద్ధి చేశా.. ఆశీర్వదించండి - సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**

**పెగడపల్లి - ప్రభాతవార్త :** ప్రతిపక్షాల హామీలు నమ్మి మోసపోవద్దని, ఆరుసార్లు ఆశీర్వదించి అసెంబ్లీకి పంపినందుకు ధర్మపురి నియోజకవర్గాన్ని మంత్రిగా అన్నివిధాలా అభివృద్ధి చేశానని, మరోసారి ఆశీర్వదిస్తే అంతకుమించిన అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంటానని, రాబోయే శాసన సభ ఎన్నికలలో బిఆర్ఎస్‌ను మంచి మెజార్టీ అందించి తనను ఆశీర్వదించాలని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మండలంలోని ఐతుపల్లి, నందగిరి, నామాపూర్, మ్యాకవెంకయ్యపల్లి, నర్సింహునిపేట గ్రామాలలో ప్రజా ఆశీర్వాద యాత్ర, ఎన్నికల ప్రచారం మంగళవారం నిర్వహించారు. బతికపల్లి గ్రామంలో నాయకులు క్యాస జైపాల్ రెడ్డి, క్యాస రఘునంధన్ రెడ్డి, పలువురు నాయకులు మంత్రి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. మహిళలు ఆయనకు నుదిట తిలకం దిద్ది ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఇంటింటా తిరుగుతూ బిఆర్ఎస్‌కు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. తన పదవి కాలంలో 14 ఎళ్ల నుంచి చేపట్టిన అభివృద్ధి పనుల గురించి ఆయన ప్రజలకు తెలిపారు. మంత్రి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, మురికి కాలువలు, సంఘ భవనాలు, వైకుంఠధామాలు నిర్మించామని, పల్లె ప్రకృతి వనాలు అందుబాటులోకి తెచ్చామన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలో ఇప్పటి వరకు ఏ రాష్ట్రంలో కూడ అమలు కావటం లేదని తెలిపారు. ఎన్నికలు వచ్చాయంటే కొందరు నాయకులు ప్రజాక్షేత్రంలోకి వచ్చి హడావుడి చేస్తారని ప్రజలు వారిని నమ్మి మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి బండి వెంకన్న. జడ్పీటీసీ కాసుగంటి రాజేందర్ రావు, ఎంపీపీ గోలి శోభ సురేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్, పెగడపల్లి,



నంచర, నందగిరి వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు వోరుగంటి రమణరావు, మంత్రి వేణుగోపాల్, కర్ర భాస్కర్ రెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు ఉప్పుగండ్ల నరేందర్ రెడ్డి, నాయకులు ఇరుగురాల ఆనంద్,జిట్టబోయిన కొండయ్య, గాజుల రాకేష్, ఇనుగండ్ల కరుణాకర్ రెడ్డి, ఇనుగండ్ల లక్ష్మీ మోహన్ రెడ్డి, నెరువట్ల బాబుస్వామి, ఉప్పులంచ లక్ష్మణ్, బాలసాని శ్రీనివాస్,కోరుకంటి రాజేశ్వర్ రావు, సాయిని రవి, అన్నెమల్ల కాంతయ్య, తోట మోహన్ రెడ్డి, సుంకరి మమత రవి, ఆరెల్లి లక్ష్మీరాజం, తోడేటి లోకేష్ యాదవ్, నామ సురేందర్ రావు, పూల్లూరి సత్యనారయణ, మాదారాపు కర్ణాకర్ రావు, తాటిపాముల రాజు, గండ్ర ప్రవీణ్ రావు, సంజీవ రెడ్డి, జానీ పాష, వెంకట్ రెడ్డి, వెల్మ సత్యనారయణ రెడ్డి, రహీం, పెద్ది సంతోష్, పలుమారు విజయ్ యాదవ్, తడగొండ సాగర్, షేక్ షకీల్, సోల్లేటి సంతోష్, , జేరిపోతుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## లారీ యార్డ్‌లోనే హెలికాప్టర్ లాండింగ్

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

సీఎం కేసీఆర్ ఎన్నికల ప్రచార బహిరంగ సభ లక్ష్మీపురం గ్రామంలో ఈనెల 13న జరగనున్న నేపథ్యంలో మంగళవారం హెలికాప్టర్ ల్యాండింగ్ స్థలాన్ని జిల్లా స్థాయి అధికారులు, స్థానిక అధికారులు పరిశీలించారు. సీఎం కేసీఆర్ హెలికాప్టర్ లాండింగ్ లారీ యార్డ్ స్థలంలోనే ల్యాండ్ అవునున్నట్లు అధికారులు తెలియజేశారు.

## బిఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు

చర్ల ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టే అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మంగళవారం బీఆర్ఎస్ పార్టీలో చేరిన చర్ల టౌన్‌లో పద్మశాలి కుటుంబాలు సుమారు 100 కుటుంబాలు, సత్యనారాయణ పురం, కలివేరు, గ్రామాల్లోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు దాదాపు 250 కుటుంబాలు భద్రాచలం నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జి తాతా మధు, భద్రాచలం నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావుల సమక్షంలో పార్టీలో చేరారు. వారికి పార్టీకి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ ఇంచార్జి మనె రామకృష్ణ, చర్ల బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సోయం రాజారావు, ప్రధాన కార్యదర్శి పోలిన లంకరాజు, ఎంపీపీ కోదండరామయ్య, సత్యనారాయణపురం పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాసరాజు, రైతు బంధు సమితి మండల కన్వీనర్ కొసరాజు రాజా, చర్ల సర్పంచ్ కాపుల కృష్ణార్జున రావు, ప్రచార కార్యదర్శి కోటేరు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇరువురు ఎమ్మెల్యే అభ్యర్థిత్వానికి నామినేషన్ దాఖలు



భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గానికి శాసనసభ్యులుగా పోటీ చేసేందుకు ఇరువురు భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి మంగీలాల్ వద్ద నామినేషన్ దాఖలు చేశారు. స్వతంత్ర అభ్యర్థిగా మర్మం తిరుపతమ్మ దాఖలు చేయగా ధర్మసమాజ్ పార్టీ నుండి రవ్వ భద్రమ్మ దాఖలు చేశారు.

# ఎంసీసీ, యంసీఎంసీ కాల్ సెంటర్‌లను పరిశీలించిన కలెక్టర్





**కరీంనగర్, ప్రభాతవార్త :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా కలెక్టరేట్ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన ఎంసీసీ, ఎంసీఎంసీ, మీడియా సెంటర్, కాల్ సెంటర్ ఇతర అన్ని ఎన్నికల విభాగాలను జిల్లా రెవెన్యూ అధికారితో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మంగళవారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. ఎన్నికలు ముగిసే వరకు అన్ని విభాగాలలో సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ఎన్నికల ప్రవర్తన నియావళి ఉల్లంఘన జరగకుండా చూడాలని, వివిధ అనుమతుల కొరకు వచ్చే ధరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. వివిధ వీడియోలు, టెలివిజన్‌లలో ప్రసారమయ్యే ఇంటర్వ్యూలు, రాజకీయ పరమైన కార్యక్రమాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పవన్‌కుమార్, సమాచార సహాయ సంచాలకులు అబ్దుల్‌కరీమ్, డీఈ సీ.హెచ్‌కొండయ్య, డీఐవో శివరాములు, డీసీవో రజనీకాంత్, ఏఈఐఈ ఉషారాణి, ఏపీఆర్వో వీరాంజనేయులు, రాంబాబు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నిత్యాన్నదానానికి విరాళం



భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి హైద్రాబాద్ వాస్తవ్యుడు మడి రాజు రూ.1లక్ష విరాళాన్ని సమర్పించారు. మంగళవారం శ్రీస్వామి వారి దర్శనార్థమై విచ్చేసిన ఈయన ముందుగా ఈ విరాళాన్ని దేవస్థాన అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా అర్చక స్వాములు అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి దేవస్థాన ఆవరణంలోని అనుబంధ దేవాలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేశారు.

## వీరయ్య కుమారుడు మధు ఎన్నికల ప్రచారం



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

శాసనసభ్యుడు పొదెం వీరయ్య కుమారుడు మధుచంద్ర మంగళవారం సాయంత్రం లక్ష్మీనగరం గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించాడు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లంకా శ్రీనివాసరావు, మరికొంతమంది సీనియర్ నాయకులతో కలిసి లక్ష్మీనగరంలోని ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రజలతో ఆయన మాట్లాడుతూ .. కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టోలో పొందుపరిచిన ఆరు గ్యారెంటీ పథకాల గురించి ప్రజలకు వివరించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. పలువురు పొదెం మధు చంద్ర సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పిలకా వెంకటరమణారెడ్డి, డీ.రఘు, శిరపు అప్పలరెడ్డి, మద్ది కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదానికి కారణమైన వ్యక్తిపై కేసు నమోదు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలం ములకపాడు గ్రామం వద్ద సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో నిర్లక్ష్యంగా వాహనాన్ని నడిపి ప్రమాదానికి కారణమైన వ్యక్తిపై దుమ్ముగూడెం పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. ములకపాడు గ్రామానికి చెందిన పూనెం ఆదయ్య అనే వ్యక్తి పొలం పనికి వెళ్ళి సోమవారం రాత్రి తిరిగి ఇంటికి వస్తుండగా చుంచుపల్లి మండలం రుద్రంపూర్ గ్రామానికి చెందిన వేల్పుల పరిపూర్ణాచారి అనే వ్యక్తి మోటార్ సైకిల్‌ను నిర్లక్ష్యంగా అతివేగంగా నడుపుతూ పాదచారుడు పూనెం ఆదయ్యను ఢీ కొట్టాడు. దీంతో ఆదయ్యకు తీవ్రగాయాలు అయ్యి కాలు విరిగింది. క్షతగాత్రున్ని కుటుంబసభ్యులు భద్రాచలం తరలించి చికిత్సలు నిర్వహిస్తున్నారు. ప్రమాదానికి కారణమైన వేల్పుల పరిపూర్ణాచారిపై దుమ్ముగూడెం ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు.

## సిపిఐ సమావేశానికి హాజరై మద్దతు కోరిన పొంగులేటి

ఖమ్మం రూరల్, ప్రభాతవార్త

కాంగ్రెస్, సిపిఐ పార్టీల నిర్ణయం మేరకు కలిసి నడుద్దామని మాయల మరాఠీగా పేరొందిన కేసిఆర్‌ను, బిఆర్ఎస్‌ను ఓడిద్దామని మాజీ ఎంపి, పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది స్థానాల్లో సిపిఐ, కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. సిపిఐ పాలేరు నియోజకవర్గ సమావేశం మంగళవారం పార్టీ కార్యాలయంలో జరుగుతుండగా అక్కడకు చేరుకుని మద్దతు కోరారు. పొంగులేటి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రత్యేక పరిస్థితులు నెలకొనానయన్నారు. బిఆర్ఎస్‌ను తప్పక ఓడించాల్సిన పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీలో చేరి పాలేరు నియోజకవర్గంలో పోటీ చేస్తున్నామన్నారు. సిపిఐ, కాంగ్రెస్ ఉమ్మడిగా పోటీ చేస్తున్న నేపథ్యంలో ప్రతి నియోజకవర్గం, ప్రతి గ్రామంలోను ఉమ్మడి కార్యాచరణ రూపొందించుకుని ఐక్యంగా ముందుకు పోవాలని పొంగులేటి కోరారు. కూనంనేని సాంబశివరావు కొత్తగూడెం నుంచి పోటీ చేస్తున్న నేపథ్యంలో ఆయన గెలుపు కోసం తన శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. కొత్తగూడెంతో తనకు ప్రత్యేక అనుబంధం ఉన్నదని, తొలుత తాను పోటీ చేయాలని భావించానని, జిల్లా రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో పాలేరుకు వచ్చానని అన్నానరు. అదృష్ట వశాత్తు ఉమ్మడి అభ్యర్థిగా కొత్తగూడెం నుంచి కూనంనేని పోటీ చేయడం సంతోషకర మన్నారు.

## బైండోవర్ నిబంధనలు అతిక్రమించిన వ్యక్తికి లక్షరూపాయల జరిమానా

మిర్యాలగూడ క్రైం, నవంబర్ 7 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర శాసన సభ ఎన్నికలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా పోలీస్‌శాఖ నిరంతరం కృషి చేస్తూ శాంతి భద్రతల విఘాతం కలిగించే వారి పట్ల ఎప్పుడికప్పుడు నిఘా పెడుతూ జిల్లాలో పాత నేరస్తులు, రౌడీషీటర్లు, గత ఎన్నికల్లో శాంతి భద్రతల విఘాతం కల్గించి పలు కేసుల్లో ఉన్న వారిని ఇప్పటికే బైండోవర్ చేసినట్లు జిల్లా ఎస్‌పి అపూర్వరావు తెలిపారు. మంగళవారం మిర్యాలగూడ ఒన్‌టౌన్ పరిధిలో గల గాంధీనగర్‌కు చెందిన రౌడీషీటర్ ఇంజమూరి కొండల్ అనే వ్యక్తిని ఎన్నికల నిబంధనల ప్రకారం బైండోవర్ చేసిన మరుసటి రోజే నిబంధనలను అతిక్రమించి అదే కాలనీకి చెందిన సాయి అనే వ్యక్తిపై దాడి చేయగా బాధితుడి ఫిర్యాదు మేరకు నిందితుడు కొండల్‌పై మిర్యాలగూడ ఒన్‌టౌన్ సిఐ రాఘవేందర్ కేసు నమోదు చేశారు. బైండోవర్ నిబంధనలను అతిక్రమించినందుకు గారు రెండవ సారి మిర్యాలగూడ తహశీల్దార్ హరిబాబు ఎదుట కొండల్‌ను హాజరు పరుచగా నిందితునికి ఒక లక్షరూపాయల జరిమానా విధించినట్లు ఎస్‌పి తెలిపారు..

### నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు :జిల్లా ఎస్‌పి

ఎన్నికలు సజావుగా ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకునేందుకు జిల్లా పోలీస్ పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామని, ఎవరైనా ఎన్నికల నిబంధనలు అతిక్రమించి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్‌పి అపూర్వరావు హెచ్చరించారు. బైండోవర్ నిబంధనలు అతిక్రమిస్తే లక్షరూపాయల నుండి మూడు లక్షల రూపాయల వరకు జరిమానా, ఏడాది పాటు జైలు శిక్ష విధించడం జరుగుతుందన్నారు. ఎవరైనా రౌడీ కార్యకలపాలకు పాల్పడుతూ శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే డ్రయల్ 100 గానీ, సంబంధిత పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలని ఎస్‌పి కోరారు.

## ఎన్నికల నిర్వహణకు అందరూ సహకరించాలి: డీఎస్పీ

త్రిపురారం,7నవంబర్,ప్రభాతవార్త:

ప్రజాస్వామ్య స్ఫూర్తితో శాంతియుతంగా పారదర్శకంగా స్వేఛ్చాయుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అందరూ సహకరించాలని మిర్యాలగూడ డివిజనల్ పోలీస్ అధికారి బి.వెంకటరగిరి అన్నారు. మండలంలోని మాటూరులో మంగళవారం స్థానిక ఎస్‌ఐ కైకూరి వీరశేఖర్ ఆధ్వర్యంలో ఎన్నికల నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక మాధ్యమాలలో ఇతరులను కించపరిచేవిదంగా రెచ్చగొట్టే కుల మత రాజకీయ పోస్టింగులు పెట్టవద్దని, గ్రామాలలో ఎవరికైనా బలవంతంగా ఎటు వేయాలని బెదిరించినా డబ్బు మద్యంలాంటివి ఇచ్చినా స్థానిక పోలీస్‌లకు తెలియజేయాలన్నారు. 18ఏళ్లు నిండిన వయోజనులందరూ తమ ఓటు ఓటరు జాబితాలో ఉందో లేదో పరిశీలించాలన్నారు. ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలను విధిగా పాటించడంతోపాటు సంయమనం పాటించి, ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులకు, పోలీసులకు సహకరించాలని అన్నారు. రాజకీయ పార్టీలు కేవలం తమ అభివృద్ధి హామీలను మాత్రమే ప్రజలకు చెప్పాలని వ్యక్తిగత విమర్శలకు పాల్పడవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో హాలియా సిఐ గాంధీనాయక్, మాజి వైస్ ఎంపిపి సైదానాయక్, మాజి సర్పంచ్ నర్సింహగౌడ్, బాలు నాయక్, వెంకట్రాం నాయక్, మంగతా నాయక్, పాండు నాయక్ ,తదితరులు పాల్గొన్నారు. నీలాయిగూడెం గ్రామానికి చెందిన బుర్రి సైదయ్య ఇటీవల తన మొబైల్ ఫోన్‌ను పోగొట్టుకున్న ఫిర్యాదును పరిశీలించి సీఈఐఆర్ పోర్టల్ సహాయంతో రికవరీ చేసి బాధితుడికి అందజేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

## డబ్బు, మద్యం సరఫరాపై పోలీస్, సర్వేలైన్స్ బృందాల నిఘా

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ:

కేంద్ర ఎన్నికల సంఘం నుండి వచ్చిన వ్యయ నియంత్రణ బృందం నేతృత్వం వహిస్తున్న డిప్యూటీ ఎలక్షన్ కమీషనర్ ఎస్‌ఎచ్ అజయ్‌బదూ, రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్, ఐటిశాఖ, వాణిజ్యశాఖ, పోలీస్ ఉన్నతాధికారులతో కలిసి హైద్రాబాద్‌లోని రాష్ట్ర ఎన్నికల కమీషన్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్, ఎస్‌పి అపూర్వరావు, ఎంసిసి నోడల్ అధికారి, స్పెషల్ కలెక్టర్ హరిసింగ్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ సంతోష్, ఇతర అధికారులు పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని వీడియో కాన్ఫరెన్స్‌లో తెలిపారు. ఇప్పటి వరకు పోలీసులు, ఇతర సర్వేలైన్స్ టీం ద్వార మొత్తం రూ.42,00,46,385 నగదు, బంగారం, మద్యం, వస్తువులు సీజ్ చేసినట్లు తెలిపారు. అందులో రూ.11,02,1319 విలువ గల బంగారు, వెండి, అభరణాలు, రెండు కోట్ల 89లక్షల22వేల622 విలువ గల 1,27,548 లీటర్ల మద్యం, 6లక్షల66వేల375 రూపాయలు డ్రగ్స్ 22లక్షల77వేల398రూపాయల ఉచితాలు పోలీస్, ఫ్లయింగ్ స్క్వాడ్, ఎక్సైజ్‌శాఖల ద్వార తనిఖీల్లో స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

## దేవాలయాల్లో జారె ప్రత్యేక పూజలు



దమ్మపేట, నవంబర్ 7 ప్రభాతవార్త:

అశ్వారావుపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా జారె ఆదినారాయణకు కాంగ్రెస్ అధిష్ఠానం పార్టీ టిక్కెట్ ఇవ్వడం జరిగింది. దీంతో మంగళవారం ఆయన దమ్మపేటలోని శివాలయం, మందలపల్లిలో గల శిరిడి సాయిబాబ మందిరంలో జారె ప్రత్యేక పూజలు చేశారు. ఈ క్రమంలో టిఆర్ఎస్ పార్టీకి చెందిన సైదా కాంగ్రెస్ పార్టీలో చేరగా జారె



ఆయనకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. తమ నాయకుడికి కాంగ్రెస్ అదిష్ఠానం టికెట్ కేటాయించడంతో జారె అభిమానులు దమ్మపేటతో పాటు మందలపల్లి, గండుగులపల్లి గ్రామాల్లో భారీ ఎత్తున బాణసంచా కాల్చి తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. పలువురు ఆయనను శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆలపాటి రామచంద్రప్రసాద్, కెవి సత్యనారాయణ, చామర్తి గోపిశాస్త్రి, పర్వతనేని ప్రసాద్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.


## గీత కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక

అశ్వారావుపేట రూరల్, నవంబర్ 7 ప్రభాతవార్త:



అశ్వారావుపేట గీత కార్మిక సంఘం నూతన కమిటీని మంగళవారం ఎన్నుకోవడం జరిగింది. స్థానిక గౌడబజార్‌లో జరిగిన ఈ నూతన కమిటీ ఎన్నికలో అధ్యక్షునిగా ఆరేపల్లి బాబూరావు గౌడ్‌ను ఎన్నుకున్నారు. అదే విధంగా ఉపాధ్యక్షులుగా ఆరేపల్లి రాము, సెక్రటరీగా మోర్ల దుర్గారావు, జాయింట్ సెక్రటరీగా బొర్రా వెంకన్నబాబులతో పాటు సొసైటీ డైరెక్టర్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తాళం సూరిబాబు, ఆరేపల్లి సాంబశివరావు, నాయుడు శ్రీనివాస్, మైనం రామకృష్ణ, వెంకటేష్, గోవింద్ పాల్గొన్నారు.

## మెచ్చా గెలుపునకు ఎంపిపి ఇంటింటి ప్రచారం



అశ్వారావుపేట రూరల్, నవంబర్ 7 ప్రభాతవార్త:

ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావును గెలుపును ఆకాంక్షిస్తూ స్థానిక ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి పేటలో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని చిన్నంశెట్టిబజార్, కన్యకాపరమేశ్వరి దేవాలయ సమీపంలో కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ఈక్రమంలో ఓ రైతు గేదెను కడుగుతుండగా ఎంపిపి ఆ గేదెను కడిగారు. అదే విధంగా కూలీలు పనులకు వెళ్తుండగా వారి క్యారేజీలను మోసి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు యుఎస్ ప్రకాషరావు, మోహన్‌రెడ్డి, సత్యవరపు సంపూర్ణ, మోహన్ తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ లోకి మొదలైన వలసలు



అన్నపురెడ్డిపల్లి, నవంబరు 07, ప్రభాతవార్త

తాము నమ్ముకున్న వ్యక్తికి సీటు రాకపోగా, కష్టపడి పని చేసిన వారిని వదిలి డబ్బుకు దాసోహమైవేరే వారికి పార్టీలో చోటు (సీటు) ఇవ్వటంతో మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హతాసులై దిక్కుతోచని స్థితిలో పార్టీలు మారుతున్నారు. మంగళవారం మండల పరిధిలోని అబ్బుగూడెం గ్రామం నుండి కాంగ్రెస్‌నాయకులు చెరుకూరి ప్రసాద్, గుడిమెట్ల రాంబాబు, బలగాని వెంకన్నలు బిఆర్ఎస్ మండలాధ్యక్షులు బోయినపల్లి సుధాకరరావు ఆద్వర్యంలో అశ్వారావుపేట బిఆర్ఎస్ శాసనసభ అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు చేతుల మీదుగా బిఆర్ఎస్ కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్ద కాలం పైగా పార్టీ అధికారంలో లేకపోయినా మండలంలో కార్యక్రమాలు చేస్తూ కాంగ్రెస్ పార్టీ గుర్తింపుని బ్రతికిస్తున్నామని, అలాంటి పార్టీ నేడునమ్ముకున్న వాళ్లను నట్టేట ముంచి సీట్లను బేరం పెట్టి డబ్బు ఉన్నవాళ్ళకే కట్టబెడుతుంటే చూస్తూ ఉండలేక బిఆర్ఎస్‌లోకి రావటం జరిగిందని ఆవేదనతో అన్నారు. మండలంలో మరికొంతమంది సీనియర్ నాయకులు సైతం పార్టీని వీడే ఆలోచనలో ఉన్నట్లు వారు తెలియజేశారు.

## బిజెపికి పలువురు రాజీనామా

త్రిపురారం,7నవంబర్,ప్రభాతవార్త:

భారతీయ జనతా పార్టీకి చెందిన మండలంలోని పలువురు నాయకులు, కార్యకర్తలు తమ పదవులతో పాటు పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. పార్టీ నాయకులు పొనుగోటి హరీష్ ఆధ్వర్యంలో రాజీనామా చేసినట్లు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలిపారు. పార్టీ అభ్యున్నతికి పనిచేసే తమకు పార్టీలో సరైన గుర్తింపు, గౌరవం లేదని నియోజకవర్గంలో నెలకొన్న అనిశ్చిత పరిస్థితి వల్ల తమ పదవులకు రాజీనామా చేశామన్నారు. కొట్టూరు వెంకటేశ్వర్లు మండల పార్టీ ఉపాధ్యక్షులు, చెదురుపల్లి శ్రీనివాస్ మండల ప్రధాన కార్యదర్శి, మెరుగు మహేష్ మండల బిసి మోర్చా అధ్యక్షులతో పాటు మోర్చాల నాయకులు ,త్రిపురారం శక్తి కేంద్ర ఇన్చార్చ్ రమణాల పరమేష్‌తోపాటు పలు బూతుల అధ్యక్షులు రాజీనామా చేసినవారిలో ఉన్నారు.

## ॥ గిరిజన ప్రజా ప్రతినిధుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి

త్రిపురారం,7నవంబర్,ప్రభాతవార్త:

రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో మాతండాలో మారాజ్యం-మావో నాటే మావో రాజ్ లాంటి దీర్ఘకాలిక ఉధ్యమ నినాదా రాజ్యాంగ ఫలితాలు అందుతున్నందున ఈ నెల 11న తెలంగాణ రాష్ట్ర స్థాయి గిరిజన ప్రజా ప్రతినిధుల ఆత్మీయ సమ్మేళనం హైద్రాబాద్‌లోని ఎస్‌ఎన్‌ఆర్ పుష్పకన్వెన్ష హాల్‌లో నిర్వహించబడుతుందని జిల్లాల వారిగా ప్రజా ప్రతినిధులు ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలను సంప్రదించి ఈ నెల 9వ తేదీలోపు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల జాబితాను ఎస్టీ సెల్ కన్వీనర్ రూప్‌సింగ్ నాయక్‌కు అందజేయాలని మాజి పార్లమెంటు సభ్యులు ప్రొఫెసర్ సీతారాం నాయక్ తెలిపారు.

## ఓ.పి.ఓ ల శిక్షణా తరగతులు తాత్కాలికంగా వాయిదా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్‌రావు

సూర్యాపేట, నవంబర్ 7, ప్రభాతవార్త:

ఈ నెల 8న నిర్వహించే ఓపిఓల శిక్షణా తరగతుల కార్యక్రమం తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. తదుపరి శిక్షణా కార్యక్రమం వివరాలు తెలియజేస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లా స్థాయి అధికారులు, మండల విద్యాశాఖాదికారులు ఎన్నికల నిర్వహణపై తమ పరిధిలో గల ఎన్నికల సిబ్బందితో ఈ నెల 10న సమావేశాలు నిర్వహించుకోవాలని ఎంఈఓ ల ఆధ్వర్యంలో నిర్వహించుకునే శిక్షణా తరగతుల అధికారులు, సిబ్బంది ఎపిక్ కార్డులు వెంట తెచ్చుకోవాలని కలెక్టర్ సూచించారు.

# రహదారులు ఆక్రమణలు షరా మామూలే...!

-చోద్యం చూస్తున్న గ్రామ పంచాయితీ - డ్రైనేజీలు దాటి వచ్చిన చిరు వ్యాపారులు- స్టేషన్ రహదారిలో ట్రాఫిక్ జామ్ సమస్య





కారేపల్లి,నవంబర్ 7, ప్రభాతవార్త :

ప్రతినిత్యం రద్దీగా ఉండే కారేపల్లి రైల్వే స్టేషన్‌కు వెళ్ళే రహదారి మార్గంలో కూరగాయల దుకాణాలు చిరు వ్యాపారులు రహదారి మార్గంపైనే విక్రయాలు కొనసాగిస్తుండడంతో వాహనాల రాకపోకలు పాదదారులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది. రహదారులపై ఆక్రమణలను తొలగించాల్సి న పంచాయితీ సిబ్బంది "నిమ్మకు నిరెత్తినట్లుగా" వ్యవహరిస్తూ ఉదాసీనతగా వ్యవహరించడంతో ఈ సమస్య ఉత్పన్నమవుతుందని స్వస్థమవుతుంది. మండల కేంద్రమైన కారేపల్లి గ్రామానికి ప్రతిరోజు గ్రామ పంచాయితీల నుండి వందలాది మంది ప్రజలు ఇతర ప్రాంతాల వారు రైలు ప్రయాణం నిమిత్తం వెళ్లే ప్రయాణీకులు స్టేషన్ బజార్ మార్గాన్ని ప్రయాణించాల్సి వస్తుంది. ఇకపోతే రహదారి మార్గంపైనే వాహనాలు నిలిపివేయడంతో పాటు కొనుగోలు చేసే వ్యక్తులతో విపరీతంగా రద్దీ ఏర్పడుతుంది. గత కొన్ని నెలల క్రితం ఈ మార్గంలో డ్రైనేజీ ఆక్రమణలు తొలగించడం తోపాటు రహదారి మార్గంపై దుకాణాలను తొలగించిన క్రమంలో రాకపోకలకు మార్గం సుగమం అయింది. అయితే ఇటీవల రాజీవ్ విగ్రహం వద్ద పక్కనే కూరగాయల విక్రయిం చడంతో పాటు డ్రైనేజీ దాటి కూల్ డ్రింక్ ట్రేలు దుకాణాల ముందు కట్టడాలు డ్రైనేజీ దాటి ఏర్పాటు చేశారు. దీంతో మరొకసారి రహదారి మార్గంపై ప్రయాణం కష్టతరంగా మారింది. ఈ పరిస్థితి ఇలా ఉంటే రహదారులు భవనాల శాఖ సిబ్బంది గానీ పర్యవేక్షించాల్సి న గ్రామపంచాయితీ అధికారులు సరైన చర్యలు తీసుకోకపోవడమే ఇలాంటి పరిస్థితి ఉత్పన్నమైందని విమర్శలు వస్తున్నాయి. విధి నిర్వహణలో పౌరులకు ఆటంకం కలిగించినప్పుడు పంచాయితీ కార్యదర్శులు చట్టరీత్యా కనీసం జరిమానాలు వేయటం కూడా జరగటం లేదు. ఇప్పటికైనా మండల అధికారులు గ్రామ పంచాయితీ జోక్యం చేసుకొని డ్రైనేజీల ఆక్రమణను స్టేషన్ బజారు రహదారి మార్గంలో వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా చూడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# సంక్షేమ పథకాలు అమలే ప్రభుత్వ లక్ష్యం





కారేపల్లి,నవంబర్ 7, ప్రభాతవార్త :

ప్రభుత్వం చేసిన అభివృద్ధి నినాదంగా సీఎం కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలే ప్రభుత్వ లక్ష్యంగా శ్రీరామరక్షగా ఉన్నాయని గ్రామాల్లో అడుగడు గునా ప్రజలు సైతం గులాబి అభ్యర్థుల కు అండగా ఉంటామని హామీ ఇస్తున్నారనీ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్ మంగళవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా గడపగడపకు సంక్షమ్ర పథకాలు ప్రచారంలో భాగంగా కొమ్ముగూడెం, ముత్యాల గూడెం గ్రామాల్లో పర్యటించి వైరా బీఆర్ఎస్ అభ్యర్థి మదన్‌లాల్‌ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రతి గడపగడపకు తిరుగుతూ ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సంత చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, సీనియర్ నాయకులు ఉన్నం వీరేందర్, బత్తుల శ్రీనివాస్, అడపా పుల్లారావు, పప్పుల వెంకటేశ్వర్లు, సర్పంచ్‌లు కల్తీ భద్రమ్మ, బానోత్ కుమార్, మాలోత్ కిషోర్, కో ఆప్షన్ ఎండి హనీఫ్, సొసైటీ డైరెక్టర్‌లు దేగల ఉపేందర్, మర్స కట్ల రోశయ్య, మండల యువజన నాయకులు భూక్యా రాంకిషోర్ నాయక్, బానోత్ కోటి, కల్తీ అరుణ్‌కుమార్, నాయకులు కల్తీ శ్రీను, ఎట్టి రాంబాబు, సరస్వతి, కిరణ్, పగడయ్య తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షం అపార నష్టం...

## వరి పంటకు తీవ్ర నష్టం

## పత్తి, మిర్చి రైతులకు ఊరట





కారేపల్లి, నవంబర్ 7, ప్రభాతవార్త :

అహర్నిశలు ఆరుగాలాల పాటు శ్రమించి పండించిన పంట చేతికి వచ్చే సమయంలో అకాల వర్షాలు రైతుల ఆశలను ఆవిరి చేశాయి. సోమవారం రాత్రి కురుస్తున్న అకాల వర్షాల కారణంగా అపార నష్టం వాటిల్లిందని రైతులు అంటున్నారు. పంట చేతికి అందివచ్చిన సమయంలో ప్రకృతి కన్నెర చేయడం పట్ల రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గడిచిన 3రోజులుగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలతో పాటు పలు చోట్ల వడగండ్ల వర్షం కురిసింది. వాతావరణ ప్రతికూల పరిస్థితుల ప్రభావంతో సింగరేణి మండలంలో పలు ప్రాంతాల్లో సోమవారం రాత్రి కురిసిన భారీ అకాల వర్షంతో వరి పత్తి పంటలకు అపార నష్టం చేకూరింది. ఖరీఫ్ సీజన్‌లో వరి సాగు చేసిన పోలంపల్లి, మాదారం, పెరుపల్లి గ్రామాల్లో వరి పైరు నేలకొరిగి నీళ్ళలో పడిపోయాయి. అదే విధంగా అనేక ప్రాంతాల్లో పంట పొలాల్లో గాలి వర్షం ప్రభావం వరి పొలాల్లో పడిపోయి నష్టాన్ని మిగిల్చింది. చాలా ప్రాంతాల్లో వరి పంట నెలకొరగడంతో పాటు పంట పొలాల్లోకి నీరు వచ్చి చేరడంతో ఇప్పట్లో వరికోత యంత్రం సహాయంతో పంటను కోసే అవకాశం కూడా లేకుండా పోయిందని రైతులు వాపోతున్నారు. మొక్కజొన్న పంట కూడా రంగుమారే అవకాశం ఉందనీ, ఇది ధరపై ప్రభావం పడేలా ఉందని చెబుతున్నారు.

# వైరాలో పలువురు బిఆర్ఎస్‌లో చేరిక



:

వైరా మున్సిపాలిటీ పరిధిలో 9,10 వార్డులకు చెందిన బొడ్డు క్రిష్ణ, షేక్ పెద్ద పుల్లయ్య, నూకవరపు శ్రీనివాసరావులు మంగళవారం వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోతు మదన్‌లాల్, ఎమ్మెల్యే రాములునాయక్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోతు మదన్‌లాల్, ఎమ్మెల్యే రాములునాయక్ వారికి పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మదన్‌లాల్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ సంక్షేమం, అభివృద్ధి చూసి పార్టీలోకి వచ్చిన వారికి అండగా ఉంటాం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు మద్దెల రవి, కట్టా కృష్ణార్జున్‌రావు, మిట్టపల్లి సత్యంబాబు, పమ్మి తిరుమలరావు, ఏలూరి నర్సింహారావు, మాదినేని ప్రసాద్, చింతలపూడి వెంకటేశ్వరరావు, ఏదునూరి శ్రీనివాసరావు, పుప్పాల అనంతరామయ్య, డాక్టర్ కాపా మురళీకృష్ణ, వనమా మల్లికార్జున్‌రావు, పలువురు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## మొక్కల సంరక్షణ మన అందరి బాధ్యత



కారేపల్లి, నవంబర్ 7, ప్రభాతవార్త :

మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరూ బాధ్యతా యుతంగా భావించాలని ఎంపీడీవో ఎం చంద్రశేఖర్ మంగళవారం పేర్కొన్నారు. మండల పరిధిలోని విశ్వనాధపల్లి గ్రామ పంచాయితీలోని పల్లె ప్రకృతి వనం, నర్సరీలలో మొక్కలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా టీ గార్డులు వంగి ఉండి కొన్ని మొక్కలు వంగి ఉండడంతో ఆ టీగార్డులను తొలగించి, మొక్కలకు ఆసరాగా కర్రలను నిలబెట్టి , తాళ్ళతో కట్టివేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... మొక్కలు నాటడమే కాకుండా అవి సక్రమంగా పెరుగుతున్నాయా...? లేదో..? చూడవల్సి న బాధ్యత కూడా పంచాయితీ కార్యదర్శులు, సిబ్బందిపై ఉందన్నారు. ఎక్కడైనా మొక్కలు వంగిపోయినట్లున్నా, వాటికి కర్రలు ఆసరాగా సరిచేయాలని, నాటిన మొక్కలకు సక్రమంగా నీరందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎపీవో అజయ్‌కుమార్, సర్పంచ్ హలావత్ ఇందిరాజ్యోతి, పంచాయితీ కార్యదర్శి సీమశ్రీ, గ్రామ పంచాయితీ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి విజయాన్ని కాంక్షిస్తూ ప్రత్యేక పూజలు



కారేపల్లి,నవంబర్ 7, ప్రభాతవార్త :

వైరా నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా మాలోతు రాందాస్ విజయాన్ని కాంక్షిస్తూ మంగళవారం కోట మైసమ్మ దేవాలయంలో కాంగ్రెస్ నేతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాంగ్రెష్ అభ్యర్థిగారాందాస్‌ను ప్రకటించ డంతో కాంగ్రెస్ నాయకులు ఆలయంలో పూజారి కైలాస్‌శర్మచే అభ్యర్థి గెలుపు కోసం ప్రత్యేక పూజలు చేశారు. మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి వీరప్రతాప్ టోనీ ఆధ్వర్యంలో నాయకులు స్వీట్లను పంపిణీ చేశారు. కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాల్సిందిగా కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ హీరాలాల్, గుగులోత్ హర్షనాయక్,గుగులోత్‌నీలవేణి, ˉభీముడు పాల్గొన్నారు.

## ప్రజాతంత్ర శక్తులను గెలిపించాలి: వేముల కొండ

కొణిజర్ల,నవంబర్07,ప్రభాతవార్త:

శాసనసభకు జరిగే ఎన్నికల్లో ప్రజాతంత్ర శక్తులు గెలిపించాలని సిపిఐ మండల కార్యదర్శి వేముల కొండ రమేష్, జిల్లా సిపిఐ సమితి సభ్యులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మంగళవారం రామనర్సయ్య నగర్, అన్నవరం, తుమ్మలపల్లి, తనికెళ్ల, అమ్మపాలెం, చిన్నగోపతి, పెద్దగోపతి, చిన్నమునగాల, కాసారం గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి సాంబశివరావు, కొత్తగూడెం శాసనసభ స్థానానికి కాంగ్రెస్, సిపిఎం, బలపరిచిన సిపిఐ అభ్యర్థిగా పోటీ చేస్తున్నందున, కొత్తగూడెం నియోజకవర్గంలో మనుకున్న మన బంధువులు, శ్రేయోభి లాషులను కలిసి సిపిఐ, పార్టీని గెలిపించేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని, వేములకొండ పేర్కొన్నారు. అధికార పార్టీ ఫిరాయింపులను ప్రతిఘటించేందుకు సిపిఐ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని వారు కోరారు. రుణమాఫి పూర్తిగా జరగకపోవడం నిరుద్యోగ సమస్య పరిష్కారం చేయకపోవడం పంటల భీమా పథకం ఏర్పాటు చేయకపోవడం పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో బిజెపి, బిఆర్ఎస్ ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని వారు ఆరోపించారు. వాగ్దానాలు అమలు చేయని పాలక పార్టీలకు ప్రజలు ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, కంపసాటి వెంకన్న, పాపగంటి సుదర్శన్, అజ్మీర బాలాజి, యాస వెంకటేశ్వర్లు, గడల శ్రీనివాసరావు, గునగంటి వెంకట లక్ష్మీనారాయణ, మోదుగు చిన్న వెంకటేశ్వర్లు, కొమ్ముగిరి మురళి తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడ మండలంలో ఎనిమిది మంది సర్పంచ్‌లు, ముగ్గురు ఎంపిటిసిలు బీఆర్ఎస్‌కు గుడ్ బై

## - త్వరలో కాంగ్రెస్‌లో చేరేందుకు నిర్ణయం...

*తల్లాడ, నవంబర్ 07, ప్రభాతవార్త*

ఈ ఐదేళ్ళ కాలంలో నియోజకవర్గంలో బీఆర్ఎస్‌లో ఉండి అనేక నిర్భందాలు ఎదుర్కోవడం జరిగిందని స్థానిక శాసనసభ్యులు వైఖరికి నిరసనగా ఎనిమిది మంది పంచాయితీ సర్పంచ్‌లు, ముగ్గురు ఎంపిటిసిలు, ఒక సొసైటి చైర్మన్ పార్టీకి రాజీనామా చేసి, త్వరలో కాంగ్రెస్‌లో చేరాలని నిర్ణయించుకున్నట్లు నాయకులు తెలిపారు. మంగళవారం స్థానిక జివిఆర్ గార్డెన్‌లో మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ దుండేటి వీరారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జక్కంపూడి కృష్ణమూర్తి మాట్లాడుతూ సర్పంచ్‌లుగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు కాంట్రాక్టు పనులు దక్కలేదని, వేరే గ్రామాల నుండి వచ్చిన నాయకులు కాంట్రాక్ట్‌లు పొందుతూ సర్పంచ్‌లను పట్టించుకోలేదని అనేక మంది నిర్భందాలు ఎదుర్కొన్నారని, ఈ నాలుగేన్నర ఏళ్ళ కాలంలో కొంత మంది సర్పంచ్‌లు ఉత్సవ విగ్రహాలుగానే ఉండగా, కాంట్రాక్ట్‌లు పొంది కోట్లు గడించారని నాయకులు ఆరోపించారు. అనేక మందిపై కేసులు బనాయించి, అణగదొక్కటం కోసం ప్రయత్నించారని, ఎన్నికల్లో సండ్ర కోసం పనిచేసిన నాయకులను సండ్ర పట్టించుకోకపోగా



ఆయన ఓటమికి కృషిచేసిన వారిని పార్టీలో గౌరవం ఇచ్చి తమకు కనీసం సభ్యత్వాలు కూడా ఇవ్వలేదని ఆరోపించారు. కొందరు ఎమ్మెల్యే వెంట తిరుగుతూ పెత్తనం చేస్తున్నారని ఈ విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని దళితబంధు, బిసి బంధు ఇప్పిస్తామంటూ ప్రజలను ఆశపెడుతున్నారని ఆరోపించారు. త్వరలో తుమ్మల, పొంగులేటి, రేణుకాచౌదరి, భట్టి విక్రమార్క నాయకత్వంలో పనిచేసి, స్థానిక కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన మట్టా రాగమయికి మద్దతు తెలపాలని నిర్ణయించుకున్నట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమ్మినేని వెంకటేశ్వర్లు, అనుమోలు బుద్దిసాగర్, పాసంగులపాటి లక్ష్మీనారాయణ, సర్పంచ్‌లు పొట్టేటి సంధ్యారాణి, మారెళ్ళ మమత, ఆదూరి దాసూరావు, ఎంపిటిసి కొమ్మినేని ప్రభాకర్‌రావు, మాజీ ఎంపిపి సరికొండ లక్ష్మీపద్మావతి, మాజీ జట్పిటిసి మూకర ప్రసాద్, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, రామచంద్రాపురం సర్పంచ్ నునావత్ కవిత, గణేశుల రవి, పోట్రు చిన్న దర్గయ్య, పొట్టేటి బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తల్లాడ మాజీ సర్పంచ్ వేమిరెడ్డి కృష్ణారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేశారు.

**సభ్యత్వం లేనోళ్ళు బీఆర్ఎస్ ఎలా రాజీనామా చేస్తారు...?**

బీఆర్ఎస్‌లో సభ్యత్వం లేనోళ్ళు బీఆర్ఎస్‌కు ఎలా రాజీనామా చేస్తారని బీఆర్ఎస్ నాయకులు ప్రశ్నించారు. స్థానిక జివిఆర్ గార్డెన్‌లో కొందరు ఎమ్మెల్యే వైఖరికి నిరసనగా బీఆర్ఎస్‌కు రాజీనామ చేస్తున్నట్లు ప్రకటించడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ఈ నాలుగేళ్ళలో బీఆర్ఎస్ పార్టీ కోసం వారు ఏనాడూ పనిచేయలేదని ఆరోపించారు.




## తల్లాడలో ఎమ్మెల్యే సండ్ర విస్తృత ప్రచారం



*తల్లాడ, నవంబర్ 07, ప్రభాతవార్త*

తల్లాడ పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తనను 4వ సారి గెలిపించాలని కోరుతూ పట్టణంలోని ప్రతి దుకాణాన్ని సందర్శించి, ఓట్లను అభ్యర్థించారు. స్థానిక కేతినేని థియేటర్ నుంచి దుకాణ యజమానులను కలిసి తనను ఎన్నికల్లో గెలిపించి అసెంబ్లికి పంపాలని కోరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టో బ్రోచర్లను ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమానికి ముందు మహిళలు కోలాటాలతో ప్రదర్శనగా తరలగా, వెనుక ఎమ్మెల్యే పార్టీ నాయకులతో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. టైలరింగ్ షాప్ వద్ద మిషన్ కుట్టారు. హోటల్ వద్ద యజమానులతో ఓట్లు వేయాలని, కాంగ్రెస్ మేనిఫెస్టోను నమ్మవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దొడ్డా శ్రీను, ఆర్. వీరమోహన్‌రెడ్డి, డి. వెంకట్‌లాల్, డి. భద్రరాజు, శీలం కోటారెడ్డి, బద్దం కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు ఎమ్మెల్యేకు హారతి పట్టారు.

## కాంగ్రెస్ నాయకుల సంబరాలు



*తల్లాడ, నవంబర్ 07, ప్రభాతవార్త*

సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా డాక్టర్ మట్టా రాగమయి అభ్యర్థిగా ఎంపిక చేయడంతో కాంగ్రెస్ నాయకులు బాణాసంచా కాల్చి, సంబరాలు జరుపుకున్నారు. స్థానిక రింగ్ రోడ్డు వద్ద జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వడ్డే రామారావు, దగ్గుల రఘుపతిరెడ్డి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి అసెంబ్లీ ఎన్నికల రణరంగం

## సత్తుపల్లి బరిలో ఎవరున్నా బీఆర్ఎస్,కాంగ్రెస్ అభ్యర్థుల మధ్యే పోటీ

*సత్తుపల్లి, నవంబర్ 07,ప్రభాతవార్త:*

ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గం భౌగోళికంగా, రాజకీయంగా ఎన్నో సంస్కృతులకు నిలయంగా నెలకొంది. ఈ నియోజకవర్గం తెలంగాణ రాష్ట్ర,ఆంధ్రా రాష్ట్ర సరిహద్దులలో నెలకొని ఉండటం మూలంగా ఈ ప్రాంత ప్రజలు భిన్నత్వంలో ఏకత్వంగా ఉంటారు. జిల్లాలో మిగతా నియోజకవర్గాలతో పోలిస్తే ఈ నియోజకవర్గానికి రాజకీయ చరిత్ర ఉంది. 1952లో వేంసూరు నియోజకవర్గంగా ఏర్పడి ఇది క్రమేపి నేడు సత్తుపల్లి నియోజకవర్గంగా కొనసాగుతుంది. ఈ నియోజకవర్గం ఎంతో మందికి రాజకీయ భిక్ష పెట్టడమే కాకుండా వారు ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి, రాష్ట్ర మంత్రులు వంటి పధవులు అలంకరించి పధవులకే వన్నె తెచ్చి నియోజకవర్గానికి దేశ, రాష్ట్ర స్థాయిలో పేరు ప్రఖ్యాతులు తెచ్చిపెట్టారు. నియోజకవర్గం నుండి అత్యున్నత పధవులు అలంకరించిన వారిలో స్వర్గీయ సర్దార్ జలగం వెంగళరావు, ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా, అనంతరం ఆయన కుమారుడు జలగం ప్రసాద్‌రావు మరియు తుమ్మల నాగేశ్వరరావులు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో రాష్ట్ర మంత్రి పధవులు అలంకరించి ఈ నియోజకవర్గ అభివృద్ధికి






బాటలు వేసి నియోజకవర్గానికి దశదిశలా పేరు తెచ్చిపెట్టారు. గత రెండు దశాబ్దాలుగా ఈ నియోజకవర్గానికి జరిగిన ఎన్నికలలో ఫలితాలు పరిశీలించినట్లయితే ఒకసారి కాంగ్రెస్‌కు పట్టం కడితే, మూడు దఫాలుగా తెలుగుదేశం పార్టీకి ప్రజలు పట్టం కట్టారు. 2004 లో జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసిన జలగం వెంకట్రావు సమీప తెలుగు దేశం అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావుపై 9,536 ఓట్లతో గెలుపొందారు. 2009లో ఈ నియోజకవర్గం తొలిసారిగా ఎస్సీకి రిజర్వ్ కాగా, కాంగ్రెస్ అభ్యర్థి సంభాని చంద్రశేఖర్‌పై తెలుగుదేశం అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య 14 వేల 8 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2014లో జరిగిన ఎన్నికలో వైఎస్ఆర్ పార్టీ నుండి పోటీ చేసిన డా. మట్టా దయానంద్‌పై తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య 2,415 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2018లో జరిగిన ఎన్నికలలో బీఆర్ఎస్ అభ్యర్థి పిడమర్తి రవిపై తెలుగుదేశం పార్టీ నుండి పోటీ చేసిన సండ్ర వెంకట వీరయ్య 19002 ఓట్ల మెజార్టీతో గెలుపొందారం.

ప్రస్తుతం నియోజకవర్గంలో 2 లక్షల 31 వేల 829 మంది ఓటర్లకు గాను, ఇందలో 1 లక్షా 13 వేల 972మంది పురుషులు కాగా, 1 లక్షా 17 వేల 847 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. నియోజకవర్గంలో ఐదు మండలాల్లో 291 పోలింగ్ స్టేషన్‌లు ఉన్నాయి,. ఈనెల 30న జరగనున్న ఎన్నికలలో నియోజకవర్గంలో ఎంత మంది పోటీలో ఉన్నప్పటికీ ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్యే పోటీ నెలకొంటుందని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. బీఆర్ఎస్ పార్టీ నుండి తాజా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, కాంగ్రెస్ పార్టీ నుండి డా. మట్టా రాఘమయి దయానంద్, బీజేపీ పార్టీ నుండి నంబూరి రామాలింగేశ్వరరావు, సీపీఎం అభ్యర్థిగా మాచర్ల భారతి, ఎంఎల్ ప్రజా పంథా అభ్యర్థిగా బీరెల్లి లాజర్‌లను ఆ పార్టీల అధిష్టాన వర్గాలు ఎంపిక చేశాయి. గెలుపు, ఓటమిలు కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల మధ్యే ఉంటుందని రాజీకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

## కమనీయంగా శ్రీవేట వేంకటేశ్వరస్వామి ఊంజల్ సేవ

*గార్ల, నవంబర్7 ప్రభాతవార్త*

మర్రిగూడెం సమీపాన శ్రీనిలయంలో స్వయంభూగా వెలసిని శ్రీవేట వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో ఎ స్వామి, అమ్మవారలకు మూడు రోజుల పాటు పవలింపు సేవలు నిర్వహించడం ఆనవాయితీ. మొదటి రోజు మంగళవారం రాత్రి ఆలయ అర్చకులు రామాయణం రామాచార్యులుస్వామి, వనమాముల రమేష్ స్వామి, యాదగిరి స్వామి,లు అమ్మవారలు స్వామివారికి వేదమంత్రోత్సరణాలతో అభిషేకాలు భక్తిశ్రద్దలతో జరిపించినారు. భక్తమండలి, మహిళలు, భక్తులు ప్రత్యేక భజలు చేశారు. అనంతరం సర్పంచ్ అజ్మీర బన్సి లాల్, శ్రీదేవి, భూదేవి సమేత స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి, పూలమాలలతో ఘనంగా అలంకరించి, స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటేశ్వర స్వామిని రంగురంగుల వివిధ రకాల పూలతో మామిడి తోరణాలతో అలంకరించిన ప్రత్యేక ఊయలలో అలంకరించారు. ఈసందర్బంగా అర్చకులు వేదమంత్రాలు ఉచ్చరించగా భక్తులు, గోవిందా హరి గోవిందా... వేంకట రమణ గోవిందా... ఊయలను ఊపుతు పవలింపు సేవలు కమనీయంగా నిర్వహించారు. కళ్యాణం అనంతరం గార్లకు చేరుకున్న స్వామికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సన్నాయి మేళతాళాలతో పురవీధుల్లో గరుధసేవలు, ఆలయం ఆవరణంలో పెద్ద రథోత్సవం, మూడు రోజుల పాటు పవలింపు సేవలు నిర్వహించడం ఆనవాయితీ అని అర్చకులు రామయణం రామాచార్యులు తెలిపారు.

## దర్గా వద్ద గ్యార్మీ ఉత్సవం!

*పరకాల, నవంబర 7, ప్రభాతవార్త*

శాయంపేట మండలం గోవిందాపూర్ శివారు వాహేద్ నగర్‌లోని దర్గా వద్ద సోమవారం రాత్రి గ్యార్మీ ఉత్సవం జరిగింది.ప్రజాప్రతినిధులు, నాయకులు చుట్టుపక్కల ప్రాంతవాసులు పాల్గొన్నారు.ఇక్కడ వెలిసిన హాజరత్ సూఫీషా మహమ్మద్ ఖాజా మొయినుద్దీన్ ఘత్తారి ఖాద్రి అజ్మీర దర్గా చెంత ప్రతి ఏటా గ్యార్మీ ఉత్సవం నిర్వహించడం ఆనవాయితీ.దర్గా పీఠాధిపతి సోఫీ మహమ్మద్ ఖాజా ఖరిదొద్దీన్ ఖాద్రి ఆధ్వర్యంలో గ్యార్మీ జెండా ప్రతిష్టాపనతో ఉత్సవం ప్రారంభమైంది.ఈ కార్యక్రమంలో దర్గా పీఠాధిపతి వంశీయులు గౌసోద్దీన్ఖాద్రీ, షుజోద్దిన్, జియాఒద్దిన్, జాఫర్, ఇమాం అజిదొద్దిన్ ఖాద్రి, నయీం, సోదా అనిత రామకృష్ణ, వైస్ చైర్మన్ రేగూరి విజయ్‌పాల్ రెడ్డి, కౌన్సిలర్లు మార్క ఉమాదేవి రఘుపతి గౌడ్, బండ రాణి సదానందం గౌడ్, శనిగరపు రజిని నవీన్, గొర్రె స్రవంతి రాజు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు డాక్టర్ మడికొండ శీను పాల్గొన్నారు.

# మీ అందరి దీవెనలతో అభివృద్దిని మరింతగా కొనసాగిస్తా

**-బిఆర్ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం -బిఆర్ఎస్ అభ్యర్థి కందాళ - 25 కుటుంబాలు బిఆర్ఎస్‌లో చేరిక**

*నేలకొండపల్లి, నవంబర్ 7 ప్రభాతవార్త:* మీఅందరి ధీవెనలతో అభివృద్దిని మరింతగా కొనసాగిస్తానని, బిఆర్ఎస్ వల్లనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్ధి కందాళ



ఉపేందరరెడ్డి వెల్లడించారు. మరొకసారి తనను ప్రజలు ఆశీర్వదించాలని ఆయన అన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో తనను గెలిపించాలని ఆయన కోరారు. దళిత సోదరులు అందరికి దళితబంధు పధకంను ఇచ్చే బాధ్యత తనదేనని ఆయన చెప్పారు. మంగళవారం

అనాసాగరం, సదాశివపురం, రామచంద్రాపురం, సుర్దేపల్లి, పైనంపల్లి, బైరవునిపల్లి గ్రామాలలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రచారంకు ఆయా గ్రామాలలో బిఆర్ఎస్ అభ్యర్ధి కందాళ ఉపేందరరెడ్డికి ప్రజలు ఘనస్వాగతం పలికారు. డప్పు వాయిద్యాలు, కోలాట బృందాలు, మహిళలు మంగళ హారతులు ఇచ్చారు. నేలకొండపలి ్ల గ్రామ సర్పంచ్ రాయపూడి నవీన్ స్వగృహం నందు బిఆర్ఎస్ అభ్యర్ధి



కందాళ ఉపేందరరెడ్డి సమక్షంలో 25 కుటుంబాలు బిఆర్ఎస్‌లో చేరారు. బిఆర్ఎస్‌లో చేరిన వారందరికి ఆయన గులాబి కండువాలను కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. ఈ సందర్బంగా జరిగిన సభలలో కందాళ ఉపేందరరెడ్డి మాట్లాడుతూ బయట వాళ్ళు వచ్చి ఏదో చేస్తారని గాబరపడొద్దని, పరాయి నాయకులు పాలేరుకు అవసరం లేదని, నేను మీ మనిషిని మీలో ఉండే వ్యక్తిని ప్రతినిత్యం మీసేవకై పని చేస్తానని ఆయన చెప్పారు. ప్రతిపక్షాలను ప్రజలు నమ్మరని, అందుకే బిఆర్ఎస్‌లోకి భారీగా వలసలు వస్తున్నారని ఆయన చెప్పారు. ఈ ఎన్నికల ప్రచారంలో గ్రామాలలోని వృద్దులను, మహిళలను ఆయన ఆప్యాయంగా పలకరించారు. అలాగే, సుర్దేపల్లి గ్రామ సర్పంచ్ తోళ్ళ వెంకటేశ్వర్లు బిఆర్ఎస్ అభ్యర్ధి కందాళ ఉపేందరరెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల సమన్వయకర్త తాళ్ళూరి జీవన్‌కుమార్, నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, ఎంపిపి వజ్జ రమ్య, ఏఎంసి చైర్మన్ నంబూరి శాంత, సిడిసి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, పైనంపల్లి, నేలకొండపల్లి, నాచేపల్లి పిఏసిఎస్‌ల అధ్యక్షులు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, తన్నీరు సత్యనారాయణ, మండల రైతుబందు కన్వీనర్



శాఖమూరి సతీష్, నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ రాయపూడి నవీన్, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గండు సతీష్, మంగాపురంతండా సర్పంచ్ భూక్య సుధాకర్, నాచేపల్లి సర్పంచ్ మందడి రాజేష్, పట్టణ బిఆర్ఎస్ కార్యదర్శి గొలుసు రవి, ముజ్జుగూడెం, నేలకొండపల్లి ఎంపిటిసి మెంబర్‌లు మేళ్ళచెరువు అరుణ, శీలం వెంకటలక్ష్మి, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, మండల బిఆర్ఎస్ కార్యదర్శి వెన్న బోయిన శ్రీను, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జ శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, నంబూరి సత్యనారాయణ, ఎస్‌కే. హుస్సేన్, యాతాకుల భాస ్కర్, మేళ్ళచెరువు నాగేశ్వర రావు, నల్లాని మల్లిఖార్జునరావు, కుండా శ్రీనివా సరావు, లింగం యలమంద, పాపినేని వెంకట

## కామేపల్లిలో భారీ వర్షం... అన్నదాతల్లో హర్షం...

*కామేపల్లి, ప్రభాతవార్త :* కామేపల్లి మండలంలో సోమవారం రాత్రి ఉరుములు మెరుపులతో భారీ వర్షం కురిసింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణీ కారణంగా కుండపోతగా వర్షం కురిసింది. చాలా రోజులుగా వర్షాలు లేక పంటలు వాలిపోయి దెబ్బతినే దశకు చేరుకున్న సమయంలో వర్షం కురియడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఎండిపోతున్న పంటలకు ఈ వర్షం ప్రాణం పోసిందన్నారు. ఒక రకంగా ఈ వర్షం కాసుల వర్షంగా వారు అభివర్ణించారు. ఏది ఏమైనా చాలా రోజులుగా వర్షాలు లేకపోవడం, అధిక ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో పంటలు ఎండిపోయి పూర్తిగా దెబ్బతినే దశలో వర్షం కురియటంతో అట్టి పంటలకు జీవం పోసినట్లు అయింది. దీంతో ఇటు రైతుల్లో... అటు వ్యవసాయ కూలీల్లో ఆనందం వ్యక్తం అవుతుంది. వరి, మిర్చి పంటకు ఇక డోకా ఉండదంటున్నారు. కాగా చేతికొచ్చిన పత్తి పంట తడిచిపోవడంతో రంగు మారి నష్టం వాటిల్లే



అవకాశం ఉందని పత్తి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని, తడిచిన పత్తిని మద్దతు ధరకు కొనుగోలు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## నూరు శాతం మేనిఫెస్టో అమలు చేసిన ఏకైక పార్టీ బిఆర్ఎస్ మాత్రమే

*చందంపేట, 7నవంబర్, ప్రభాతవార్త:* సిఎం కెసిఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందాయని దేవరకొండ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రవీంద్రకుమార్, రాష్ట్ర నాయకులు అమిత్‌రెడ్డిలు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం చందంపేట మండలంలోని యపాల బాయితండా, రేకులగడ్డ, బుడ్డోని తండా, దాసర్లపల్లి, నల్లచెలమూల, చిత్రియాల, పెద్దముల, కట్రావత్‌తండా, గగిల్లాపురం హాంఖ్యతండా గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో పలు వీధులోకల, ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలుసుకుని ఓట్లను అభ్యర్థించారు. కెసిఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం చేపట్టారు. ఆయా గ్రామాలలో ప్రజలు స్వచ్ఛంధంగా తరలి వచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి కొనసాగాలంటే బిఆర్ఎస్ రావాలని అన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే చీకట్లేఅని , వారి పాలనలో పైరవీకారులదే రాజ్యం అవుతుందని తెలిపారు. రాష్ట్రాన్ని కాపాడుకునే బాధ్యత యువతదే అని అన్నారు. కెసిఆర్ నాయకత్వం తెలంగాణకు శ్రీరామ రక్ష అని అన్నారు. గిరిజన తండాలు, గ్రామీణ ప్రాంతాలపై తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. గ్రామాల అభివృద్ధిపె ప్రత్యేక దృష్టి పెట్టానని, బిఆర్ఎస్ మేనిఫెస్టోలో పేదలందరి సంక్షేమ పథకాలు పొందు పరచడం జరిగిందని , మళ్లి రానున్నది కెసిఆర్ ప్రభుత్వంఅని ప్రభుత్వం ఏర్పడినతరువాత కెసిఆర్ అన్ని సంక్షేమ పథకాలు అమలు చేయడానికి తననున ఆదరించి నబంబర్ 30న జరిగే ఎన్నికల్లో కారుగుర్తుపై మరోసారి ఓటు వేసి గెలిపించాలని రవీంద్రకుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యానాయక్, వాడిత్య రమేష్ నాయక్, నేనావత్ కిషన్ నాయక్, బిఆర్ఎస్ మండలాధ్యక్షులు ముత్యాల సర్వయనయ, జడ్పీటిసి కేతావత్ బాలు, మాజి ఎంపిపి ఏర్పుల గోవింద్ యాదవ్, రైతుబంధు అధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, కేతావత్ శంకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి అకర్షితులై పార్టీలో చేరిక: నోముల భగత్

*హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 7:* ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధికి అకర్షితులై బీఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారని సాగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్ధి నోముల భగత్ అన్నారు. మంగళవారం హాలియాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తిరుమలగిరి సాగర్ మండలం జాల్‌తండా నుంచి 20 కుటుంబాలు, పెద్దవూర మండలం పులిచర్ల, పొట్టేవ్రాతండా నుంచి 100 కుటుంబాలు కాంగ్రెస్ , వివిధ పార్టీలను వీడి బీఆర్ఎస్‌లో చేరగా వారికి ఎమ్మెల్యే భగత్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజల జీవితంలో వెలుగులు నింపాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ ఏర్పాటు చేసిన అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే మీలాంటి నాయకత్వానికి మేమందరం అండగా ఉంటామంటూ పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో జటావత్ హరిలాలు, స్వామి, వాలానాయక్, వీరబోయిన వెంకటయ్య, రామాగరవు, అఖల్, గోపి, పలువురు చేరగా కార్యక్రమంలో జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, పాక్స్ చైర్మన్ గుంటుక వెంకట్‌రెడ్డి, జటావత్ రవినాయక్, పిడిగం నాగయ్య, దాసరి సైదమ్మనాగయ్య, శంకర్, దేవసాని లక్ష్మయ్య, పుల్లారెడ్డి, లక్ష్మయ్య, బొడ్డుపల్లి చిరంజీవి, వెంకటయ్య, విజయ్, రమేష్, స్వామి, ప్రకాష్, దస్రు, శ్రీకర్, శివాజీ, రవి, బాలాజీ, కొండలు ఉన్నారు.




## పెద్దతండా యువత బిఆర్ఎస్‌లో చేరిక



*ఖమ్మం రూరల్, నవంబర్ 07, ప్రభాతవార్త* ఖమ్మం రూరల్ మండలం పెద్దతండాకు చెందిన యువత మంగళవారం బిఆర్ఎస్‌లో చేరారు. తండాకు చెందిన 14 మంది యువకులకు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బానోతు చంద్రావతి, మండల నాయకులు ఉన్నారు.

## కాంగ్రెస్‌తో కలిసి ఎన్నికలలో ముందుకు....

*కామేపల్లి, నవంబర్ 7 ప్రభాతవార్త:* దేశం, రాష్ట్రంలో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా కాంగ్రెస్‌తో కలిసి ఎన్నికలలో ముందుకు వెలుతున్నామని సీపీఐ రాష్ట్ర నాయకులు ఏపూరి బ్రహ్మం మంగళవారం తెలిపారు. కాంగ్రెస్‌తో పొత్తు ధర్మాన్ని పాటించాలని సీపీఐ శ్రేణులను ఆయన కోరారు. సీఎం కేసీఆర్ నియంతలా పాలిస్తున్నారని విమర్శించారు. ఈ ఎన్నికలలో



ఆయనకు బుద్ధి చెప్పాలన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావుకు కొత్తగూడెం టికెట్‌ను కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సీపీఐ పార్టీ అభ్యర్ధి కూనంనేని విజయం తథ్యమన్నారు.

## ఇల్లందు సిపిఎం అభ్యర్ధిగా దుగ్గి కృష్ణ

*కామేపల్లి, నవంబర్ 7 ప్రభాతవార్త:* కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామానికి చెందిన భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు జిల్లా నాయకులు, గిరిజన సంఘం నేత, పోరాట యోధుడు దుగ్గి కృష్ణ ఇల్లందు నియోజకవర్గ అభ్యర్ధిగా పోటీ చేస్తున్నారు. సీపీఎం పార్టీ ఇల్లందు నియోజకవర్గ అభ్యర్ధిగా దుగ్గి కృష్ణ పేరును ఆ పార్టీ మంగళవారం అధికారికంగా ప్రకటించింది. సీపీఎం పార్టీ అభ్యర్ధిగా దుగ్గి కృష్ణ పేరు ఖరారు కావడం పట్ల



మండల, జిల్లా, డివిజన్ పార్టీ, ప్రజలు, గిరిజనులు, మద్దులపల్లి గ్రామస్తులు, మండల వాసులు హర్షం వ్యక్తం చేశారు. దుగ్గి గెలుపు తథ్యమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలను చైతన్య పరచి ఎన్నికలలో విజయం సాధించడం జరుగుతుందని దుగ్గి కృష్ణ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. తమ గెలుపుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు.

## అయ్యప్ప భక్తులకు నిత్యాన్నదానం



*కామేపల్లి, నవంబర్ 7 ప్రభాతవార్త:* కామేపల్లి గ్రామంలో అయ్యప్ప స్వాములకు 41రోజుల పాటు నిత్యాన్నదానం చేయుటకు అవసరమైన ప్రత్యేక షెడ్డు ఏర్పాటు పనులను మంగళవారం సాంప్రదాయబద్దంగా భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కన్నమాల వెంకటేశ్వర్లు, గట్ల వెంకన్న స్వామి, భాగం రామారావు స్వామి, కన్నమాల రాంబాబు, గ్రామ పెద్దలు అంతోటి అచ్చయ్య, అజ్మీర కుమార్, హీరాలాల్, తంగేళ్ళపల్లి తిరుపతయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు కూనంనేని నామినేషన్

**- లక్ష్మీదేవిపల్లి మార్కెట్ యార్డు నుంచి ప్రదర్శన**
**- తరలి రావాలని శ్రేణులకు పిలుపు**
**- హాజరుకానున్న నారాయణ**



**కొత్తగూడెం, నవంబర్ 7 – ప్రభాతవార్త:**
సీపీఎం, కాంగ్రెస్ ఇతర ప్రజా సంఘాలు బలపర్చిన సీపీఐ అభ్యర్థిగా, పార్టీ కార్యదర్శి కూంనేని సాంబశివరావు బుధవారం నామినేషన్ వేయనున్నారు. కాంగ్రెస్, సీపీఐ ఒప్పందంలో భాగంగా కొత్తగూడెం స్థానాన్ని సీపీఐకి కేటాయించిన విషయం విధితమే. సీపీఐ రాష్ట్ర సమితి కూనంనేనిని అభ్యర్థిగా ప్రకటించారు. నామినేషన్‌ను పురస్కరించుకొని లక్ష్మీదేవిపల్లి మార్కెట్ యార్డు నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించనున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా తెలిపారు.

**- పాత్రికేయునిగా ప్రస్థానం**

డిగ్రీ పూర్తి చేసిన తర్వాత కూనంనేని ప్రస్థానం పాత్రికేయునిగా ప్రారంభమైంది. విశాలాంధ్ర హైదరాబాద్‌లో ఆయన సబ్ ఎడిటర్ ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించారు. 1980 దశకంలో కొత్తగూడెంలో విశాలాంధ్ర విలేఖరిగా పనిచేసేందుకు వచ్చిన ఆయన అత్యంత చురుకుగా వ్యవహరిస్తూ అనతి కాలంలోనే సమస్యలపై అవగాహన పెంచుకొని ఆయన రాసిన వార్తలు అప్పట్లో తీవ్ర చర్చనీయాంశలయ్యాయి. పార్టీ సభ్యునిగా అత్యంత క్రియాశీలకంగా వ్యవహరించిన కూనంనేని సీపీఐ కొత్తగూడెం పట్టణ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 1987లో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన మండల పరిషత్ ఎన్నికల్లో కొత్తగూడెం మండల తొలి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. అప్పట్లో ఆయన ఎన్నిక ఒక చారిత్రక అంశంగా చెప్పుకున్నారు. ఆయన మండలాధ్యక్షుడిగా ఉన్న సమయంలో రామాంజనేయ కాలనీ సహా పలు కాలనీలను నిర్మించారు. కొత్తగూడెం పట్టణ విస్తృతికి కృషి చేశారు. జిల్లా పరిషత్ సమావేశంలో తనదైన బాణిలో సాంబశివరావు సమస్యలను ప్రస్తావించి పలువురి ప్రశంసలు పొందారు. 2014లో ఓటమి చెందిన కూనంనేని 2018 ఎన్నికల్లో సీపీఐ, కాంగ్రెస్ మధ్య అవగాహన ఉండటంతో కొత్తగూడెంలో కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి కృషి చేశారు. 2023 సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్, సీపీఐ, ఒప్పందంలో భాగంగా సీపీఐకి కొత్తగూడెం స్థానం కేటాయించడంతో కూనంనేని బుధవారం నామినేషన్ వేయనున్నారు.

బుధవారం జరగనున్న కూనంనేని సాంబశివరావు నామి నేషన్ కార్యక్రమానికి సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ, కాంగ్రెస్ ప్రచార కమిటీ కో కన్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, పోట్ల నాగేశ్వ రరావు, నాగా సీతారాములు, పోటు ప్రసాద్, అయోధ్య, రావులపల్లి రాంప్రసాద్, కనకయ్యతో పాటు టీజేఎస్, ఇతర ప్రజా సంఘాలు,కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే అభ్యర్థిత్వానికి పలువురు నామినేషన్ సెట్ దాఖలు

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
ఖమ్మం నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ నామినేషన్ సెట్‌ను మున్సిపల్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆదర్శ్ సురభికి నగర మేయర్, పునుకొలు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమ జోహార, సుడా చైర్మన్ విజయ్ కుమార్, జెడ్పీటీసీ ప్రి యాంకలు ఆయా పత్రాలు దాఖలు చేశారు. అదేవిధంగా ఖమ్మం నియో జకవర్గ ఎమ్మెల్యే ఇండిపెండెంట్ అభ్యర్థిగా పాల్వంచ రామారావు, ఇండిపెండెంట్‌అభ్యర్థిగా రమావజ్జల రవికుమార్ నామినేషన్‌దాఖలు చేశారు.

## బాణాసంచా విక్రయదారులు నిబంధనలు పాటించాలి

**అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్**

**ఖమ్మం, నవంబర్ 7, ప్రభాతవార్త ః**
దీపావళి పండుగను పురస్కరించుకొని నగ రంలో భాణాసంచా విక్రయదారులు నియమ నిబంధనలను ఖచ్చి తంగా పాటించాలని తదనుగుణంగా అను బంధ శాఖల అది కారులు తగు చర్యలు చేపట్టాలని అధనపు కలెక్టర్ డి మధుసూదన్‌నాయక్ మంగళవారం సూచించారు. ఈ సందర్భంగా ఈనెల 12న దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని నగరంలో ఏర్పాటు చేయనున్న బాణాసంచా విక్రయషాపుల ఏర్పాట్లపై నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో అనుబంధ శాఖల జిల్లా అధికారులుబాణాసంచా షాపుల విక్రయదారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపుకలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నగరంలోని ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ కళాశాల మైదాన ఆవరణలో బానాసంచా విక్రయ దుకాణాలను ఏర్పాటుకు పోలీసు శాఖ వారు లైసెన్స్ జారీ చేస్తారని, పోలీస్, రెవిన్యూ, మున్సిపల్, అగ్నిమాపక, విద్యుత్, అనుబంద శాఖల అధికారులు బాణాసంచా విక్రయదారులు ఏర్పాటు చేసే షాపులలో లైసెన్స్ నిబంధనలు ఖచ్చితంగా పాటించేలా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో నగరపాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ మల్లీశ్వరీ, జిల్లా పంచాయితీ అధికారి హరికిషన్, ఎస్అండ్ బీజీఎన్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ జకీరుల్లా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా॥ మాలతీ, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో చంద్రశేఖర్, వైరా, మధిర మున్సిపల్ కమీషర్లు వెంకటేశ్వర్లు, రమాదేవి, జిల్లా అగ్నిమాపక శాఖ, విద్యుత్ శాఖాధికారులు, పోలీస్ శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్‌లు, ఖమ్మం అర్బన్ తహాశీల్దార్ స్వామి పాల్గొన్నారు.



## ఆమ్ ఆద్మీ పార్టీ నుండి బీఆర్ఎస్‌లోకి చేరిన పలువురు నాయకులు

**-పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన పువ్వాడ**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన పలువురు ఆ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఖమ్మం టౌన్ బీఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ ఇసాక్ ఆధ్వర్యంలో ఖమ్మం నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ గాఫూర్, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు హామిత్, నగర మైనార్టీ అధ్యక్షుడు చోటు, సుఫియన్ రెడ్డి, సాయి సతీష్, కోటి, కలీం, ఘని నిజాం, నాగుల్ మీరా, షకీల్, షాహిద్ హామీద్, అర్షద్, వెంకట్, సురేష్, శ్రీను, సుధాకర్, మేహబూబ్, హరీష్, శంకర్ తదితరులు బీఆర్ఎస్‌లో చేరారు. రానున్న ఎన్నికల్లో తామంతా కష్టపడి పని చేసీ బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్‌ని గెలిపించుకుంటామని పేర్కొన్నారు.

# ఉమ్మడి అభ్యర్థులను గెలిపిద్దాం

**-పాలేరు నియోజకవర్గ సమావేశంలో భాగం**




**ఖమ్మం, ప్రభాతవార్త**
రాష్ట్ర శాసనసభకు జరుగుతున్న ఎన్నికల్లో సిపిఐ, కాంగ్రెస్ పార్టీలు ఉమ్మడి అవగాహనతో పోటీ చేస్తున్నాయని, కాంగ్రెస్, సిపిఐ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమంతరావు కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ వారి అధికారాలను దూరం చేయాలని ఆయన తెలిపారు. పాలేరు నియోజకవర్గ సమావేశంలో మంగళవారం ఖమ్మం సిపిఐ కార్యాలయం గిరిప్రసాద్ భవన్‌లో అజ్మీర రామ్మూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో బాగం హేమంతరావు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ విధానాలు దేశ భవిష్యత్‌కు గొడ్డలి పెట్టులా మారాయన్నారు. నియంతాల వ్యవహరిస్తున్న మోడీని గద్దె దించేందుకు దేశంలోని ప్రధాన రాజకీయ పార్టీలు ఒకే వేదికపైకి వచ్చి ఇండియా పేరుతో కూటమిగా ఏర్పడ్డాయన్నారు. అక్రమంలోనే రాష్ట్రంలోని బిఆర్ఎస్ ఏకపక్ష ప్రజా వ్యతిరేక విధానాల నుంచి తెలంగాణ ప్రజలు బయట పడాలంటే బీఆర్ఎస్‌ను తప్పక ఓడించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్న యువత ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకతను ప్రదర్శిస్తున్నదని నియామకాలు లేకపోవడం, పేపర్ లీకేజీలు, యువతలో నైరాశ్యాన్ని నింపాయన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై వస్తున్న సదేహాలు విమర్శలపై సమాధానం చెప్పుకోలేని స్థితిలో ఉన్నదని వీటన్నింటి నేపథ్యంలో కాంగ్రెస్‌తో పని చేయాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించిందన్నారు. పొత్తులో భాగంగా పాలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్‌ను బలపర్చాలని, కొత్తగూడెం నుంచి రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పోటీ చేస్తున్నాడని పొత్తు ధర్మాన్ని పాటించాలని కాంగ్రెస్, సిపిఐ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహ్మద్ మౌలానా, రాష్ట్ర సమితి సభ్యులు సిద్ధినేని కర్ణకుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భానుప్రసాదన, మిడికంటి వెంకటరెడ్డి, జిల్లా సమితి సభ్యులు పుచ్చకాయల కమలాకర్, పుచ్చకాయల సుధాకర్, దంతాల బాలరాజు, బత్తుల రాధాకృష్ణ, బి. నర్సింహా, యడ్లపల్లి శంకరయ్య, చెరుకుపల్లి భాస్కర్ పాల్గొన్నారు.



## నామినేషన్ పత్రాలతో తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకున్న పువ్వాడ

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
ఖమ్మం నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా నామి నేషన్ దాఖలు పత్రాలను తల్లిదండ్రులు పువ్వాడ నాగేశ్వరరావు, విజయలక్ష్మిల నుండి పువ్వాడ అజయ్ కుమార్ ఆశీర్వాదం తీసుకు న్నారు. నామినేషన్‌కు అయ్యే నగదును తల్లిదండ్రుల నుండి తీసుకుని ఆయా నామినేషన్‌ను దాఖలు చేశారు.






## ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో వర్క్‌షాప్

**ఖమ్మం విద్యా విభాగం,నవంబర్ 7, ప్రభాతవార్త ః**
ప్రియదర్శిని మహిళల ఇంజనీరింగ్ కళాశాలలో అప్ స్కిల్స్ ఖమ్మం వారిచే సీఎస్ఈ, సీఎస్ఎమ్ విద్యార్థినీలకు వెబ్ డిజైనింగ్ పై ఒకరోజు వర్క్ షాప్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీలకు వెబ్ డిజైనింగ్, వెబ్ సైట్స్‌ల రకాలు, వెబ్ అభివృద్ధి పద్దతులు, వెబ్ సైట్స్ బిల్లర్స్, కంటెంట్ మేనేజ్‌మెంట్ సిస్టం, వెబ్ అప్లికేషన్స్, రెసుమ్‌ని ఏఐ ద్వారా ఏలా సిద్ధం చేయాలి. లింకేడిన్ ప్రొఫైల్ ను ఏలా సర్వోత్తమీకరణం చేస్తారు, సంస్థాగత నిర్మాణం మొదలగు వాటిపై విద్యార్థినీలకు వివరణాత్మకంగా హాండ్స్ ఆన్ ట్రైనింగ్‌ను అప్ స్కిల్స్ సంస్థ ప్రతినిధి స్రవంతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డా॥ కాటేపల్లి నవీన్‌బాబు, కళాశాల అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ, కళాశాల ప్రిన్సిపాల్ డా॥ బి గోపాల్, కళాశాలకు చెందిన వివిధ విభాగాల హెచ్‌వోడిలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.